కర్నూలు । నంద్యాల
వార్త
5 నవంబర్ 2022 శనివారం పేజీలు 4

# జగనన్న గోరుముద్దలో పోషకాహారం ఉండాలి : కలెక్టర్



2లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, నవంబర్ 4 ప్రభాతవార్త :** పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద నాణ్యంగా ఉండాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కర్నూలు రూరల్ మండలం మిలిటరీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జగనన్న గోరుముద్ద అమలును కలెక్టర్ తనిఖీ చేశారు.. అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు, స్వీట్ చిక్కి ని విద్యార్థినులతో పాటు కలిసి భోంచేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం తయారు చేసిన తీరును, మంచినీటి సదుపాయాలు , తరగతి గదులను తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉంటుంది.. రుచిగానే ఉంటోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. బాగా ఉంటుందని విద్యార్థినులు సమాధానం చెప్పారు అనంతరం కలెక్టర్ సైన్స్ ల్యాబ్ ను , డిజిటల్ లైబ్రరీని పరిశీలించారు , ఆ తరువాత క్లాసు రూములు పరిశీలించారు..ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు.. సుమతీ శతకం లోని వినదగు నెవ్వరు చెప్పిన అనే పద్యాన్ని విద్యార్థులతో చెప్పించారు . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.. భోజనం ద్వారా విద్యార్థులకు మంచి పోషకాహారం లభించాలని సూచించారు..

# ఆ పాఠశాలలో అన్ని సమస్యలే..







పాఠశాల చుట్టు నిలిచిన నీరు

**- మరుగుదోడ్లు లేవు-ప్రహారిగోడ లేదు, పాఠశాల చుట్టు నీరే**

**నంద్యాల విద్య, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపుకోసం, అభివృద్ది కోసం నాడు నేడు కింద చేపట్టిన పనులు పూర్తికాక విద్యార్థులు అవస్థలు పడుతున్న వైనం పట్టణానికి సమీపంలో ఉన్న వైయస్ఆర్ నగర్‌లో ఉన్న మున్సిపల్ ఉర్దు పాఠశాల విద్యార్థుల అవస్థలు అన్ని ఇన్నికావు. పాఠశాలకు నాడు నేడు కింద రూ.24 లక్షలు మంజూరై నెలల దాటినా పనులు చేయక ఉర్దు విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఆ పాఠశాలలో 120 మంది విద్యార్థులు చదువు తున్నారు. బాలబాలికలకు మూత్రశాలలు, మరుగుదొడ్లు, వసతి సదుపాయాలు లేక చాల ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల చుట్టు వర్షపునీరు నిలబడి ఉంది. నీటిలోనే విద్యార్థులు నడిచి వెళ్తున్నారు. విద్యార్థులు పడుతున్న బాధలు, అవస్థలు అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. పాఠశాల అవర ణలోని కంకరు వృధాగా పడివుంది. పాఠశాలకు ప్రహారిగోడ లేకపోవడంతో అపరిశుభ్ర వాతావరణంతో పాటు అకతాయిలకు అడ్డాగా మారింది. మద్యంతో పాటు సీసాలు పగలగొట్టడంతో విద్యార్థులకు గాయాలు అవుతున్నాయి. తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై నంద్యాల ఎంఇఒ బ్రహ్మంను ప్రభాతవార్త వివరణ అడగ్గా నిధులు మంజూరు అ య్యాయని పనులు కమిటీ చేపట్టాల్సి ఉం దని వివరణ ఇచ్చారు. మున్సిపల్ ఇంజనీర్ రమణ మూర్తికి పలుమార్లు ఫోన్ చేసినప్పటికి స్పందించకపోవడం విశేషం. ఈవిషయంపై అల్మేవ రాష్ట్ర సలహాదారు ఎస్ఎండి అబులైజ్ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్‌పాషాలు ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా కాంట్రాక్టరుతో మాట్లాడి విలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.

## ఓవైపు నకిలీ విత్తనాలు..మరోవైపు అతివృష్టి

**- ఖరీఫ్ సీజన్‌లో నిలువునా మోసపోయిన రైతులు - పంటలు నష్టపోయినట్లు గుర్తించిన అధికారులు - ప్రభుత్వం రైతులను ఆదుకునేనా**





2లో

**మంత్రాలయం, నవంబర్ 4, ప్రభాతవార్త:** నేటికాలంలో రైతుల పరిస్థితి జూదంలా తయారయ్యింది.పొలాలు సాగుచేయ్యకపోతే బ్రతకలేరు. సాగుచేస్తే అతివృష్టో,అనావృష్టో ఏర్పడి పంటలు చేతికిరాక తీవ్ర అప్పులపాలవుతున్నారు.అప్పుల బాధ తాళలేక రైతులకు చివరికి చావే శరణ్యమవుతోంది.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ కూడా రైతులను నిలువునా ముంచేసిందనే చెప్పాలి.విత్తనాలు,ఎరువులు.క్రిమి సంహారక మందులు అన్నీ నకిలీవి రైతులకు అంటకట్టి విత్తనాల విక్రయదారులు,డీలర్లు రైతులను నిలువునా ముంచేశారు.వీటికి తోడు ఖరీఫ్ సీజన్‌లో అధికంగా వరా ్లలు రావడంతో అతివృష్టి ఏర్పడి పంటలు దిగుబడులు రాలేదని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా వర ్షం ఎక్కువగా రావడంతో పత్తిచెట్లకు ఉన్న పత్తికాయలు నల్లరంగులోకి మారి పనికిరాకుండా పోయింది.అనేకచోట్ల పత్తికాయలు అన్నీ రాలిపోయినట్లు రైతులు తెలిపారు.ఒక్కో చెట్టుకు అతి తక్కువగా 50-60 పత్తికాయలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం 2-3 కాయలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఎకరానికి సుమారు రూ.లక్ష పెట్టుబడి కాగా ఇందులో రూ.10,000 కూడా రాదని రైతులు వెల్లడించారు.అప్పులు చేసి రైతులు పంటలు పండిస్తే ఆఖరికి పెట్టుబడి కూడా రాలేదని తెలియజేశారు.

## కొండలను పిండి చేస్తున్నారు..

**- కొల్లుగొడుతున్న ప్రకృతి సంపద .. - అక్రమంగా కొండరాళ్లు తరలింపు..**



**కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త :** ప్రకృతి సంపదగా కొనసాగుతున్న కొండలను కొంత మంది అక్రమార్కులు పిండి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు..కోసిగి మండలంలోని నేలకోసిగి గ్రామ పరిధిలో ఉన్న తిమ్మప్ప కొండ బండలను కొంతమంది పగలగొడుతూ రాళ్లుగా మార్చి అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు..గ్రామ పరిధిలో ఉన్నటుంటి కొండలు గ్రామీణ ప్రకృతికి ఎంతో దోహదపడుతాయి.. అయితే ఈ కొండలను తొలచి రాళ్లుగా మార్చాలంటే ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలి.. ముఖ్యంగా పంచాయతీ పరిదిలో సెస్సును చెల్లించడంతో పాటు రాయాల్టిని కూడా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.. అయితే ఈ ప్రాంతంలో మాత్రం ఏలాంటి లైసెన్సులు లేకుండా అక్రమంగా కొండలను తొలుస్తూ వాటిని పిండి చేస్తున్నారు.. ముఖ్యంగా ప్రకృతికి ఆనవాళ్లుగా మారుతున్న కొండలు భవిష్యత్తులో కనుమరుగయ్యే అవకాశం ఉంది.. అంతేకాక నేలకోసిగి గ్రామ పరిధిలోని తిమ్మప్ప కొండపై ఈ ప్రాంత వాసులకు ఇలవేల్పు అయిన తిమ్మప్ప ఈ కొండపైనే కొలువై ఉన్నాడు.. ప్రతి శనివారంతో పాటు, కార్తీకమాసంలో భక్తులు కొండపైకి చేరుకుని తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.. దేవుని కొండగా పిలుస్తున్న ఈ తిమ్మప్ప కొండనే కొంత మంది అక్మార్కులు లక్ష్యంగా చేసుకుని కొండల పగలగొట్టుతూ కొండను తొలుస్తున్నారు..ఒకవైపు దేవుని మాన్యంగా ఉంటున్న ఈ కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి గుడికి చేరుకునేందుకు కూడా అవకాశం లేకుండా అక్రమార్కులు కొండను తరగిస్తున్నారు..నిత్యం ఎంతో భక్తితో పూజలు అందుకుంటున్న తిమ్మప్ప స్వామని దర్శించుకునేందుకు భక్తులు పలు ఇబ్బందులు పడుతున్నారు.. కొండలను పగలగొట్టి ఇంటి నిర్మాణానికి అవసరమైన రాళ్లుగా మార్చి అధికధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.. ఇంత జరుగుతున్నా మైనింగ్ అధికారులు దృష్టి పెట్టకపోవడం విచారకరమని నేలకోసిగి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైన ఉన్నతాధికారులు, సంబందిత అధికారులు ఈ అక్రమ మైనింగ్‌పై దృష్టి సారించి అక్రమంగా కొండలను తొలుస్తూ రాళ్లుగా మార్చి విక్రయిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొండపై ఉన్న తిమ్మప్ప స్వామి గుడికి ఎలాంటి ప్రమాదం జరుగకుండా చూసుకోవాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు..





## ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.12లక్షల చెక్కు అందజేత



**బేతంచెర్ల, నవంబర్4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముసలాయిచెరువుకు చెందిన మిడుతూరు జయరామిరెడ్డి భార్య లక్ష్మిదేవికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.12లక్షల చెక్కును అందజేశారు.మిడుతూరు జయరామిరెడ్డి కాలేయ వ్యాధితో బాధపడుతూ వైద్యఖర్చుల నిమిత్తం భారీగా ఖర్చు పెట్టడంతో కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ఈ ఆర్థిక సహాయం మంజూరైనట్లు అధికారులు తెలిపారు.కుటుంబానికి అండగా నిలబడేందుకే ప్రభుత్వం భారీ ఎత్తున సహకారం అందించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి బుగ్గన అన్నారు.దీనిని సద్వినియోగపరుచుకుని కుటుంబాన్ని పోషించుకోవాలని మహిళకు సూచించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి తదితరులు ఉన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సద్వినియోగం చేసుకోండి

**:- మంత్రి గుమ్మనూరు జయరాం**




2లో

**ఆలూరు,నవంబరు 4,ప్రభాతవార్త :** రైతులకు ప్రభుత్వం అందచేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు,స్ప్రింకర్లను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాయలంలో ఆలూరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు డ్రిప్ యూనిట్ల పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ జిల్లాలో అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల సద్వినియోగానికి డ్రిప్,స్ప్రింకర్ల యూనిట్లను ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వార రాయితీపై ప్రోత్సహించుచున్నదన్నారు. డ్రిప్ మరియు స్ప్రింకర్ల యూనిట్లు అమలు పరుచుటకు 2022-23కు గాను 6500హెక్టార్ల భౌతిక లక్ష్యం నిర్దేశించడం జరిగిందని అందుకు గాను జిల్లాలోని గ్రామస్థాయిలో ఉన్న రైతుభరోసా కేంద్రాల ద్వార డ్రిప్ మరియు స్ప్రింకర్ల యూనిట్ల ఏర్పాటుకు 9895మంది రైతులు 11024హెక్టార్ల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్న రైతులు పొలాల్లో రైతు ఎంపిక చేసుకున్న కంపెనీ వారు వారి పొలాలు పరిశీలించి సూక్ష్మసేద్యంలో ఉన్న నిబంధనలు అనుసరించి 90లేదా70శాతం రాయితీపై డ్రిప్ యూనిట్ల కొరకు మరియు 55లేదా45శాతం రాయితీపై స్ప్రింకర్ల యూనిట్ల కొరకు అంచనా విలువను తయారు చేసి సదరు రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అంచనా విలువ ఆధారంగా రైతు వాటా చెల్లించిన రైతులకు వెంటనే జిల్లా కలెక్టర్ పరిపాలన పరమైన అనుమతులు తీసుకుని డ్రిప్,స్ప్రింకర్ల యూనిట్ల పరికరాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గ పరిధిలోని 6మండలాల్లో 1350హెక్టార్లలో డ్రిప్ మరియు స్ప్రింకర్లు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. అందుకుగాను 1149.19హెక్టార్లలో 976మంది రైతులు డ్రిప్,స్ప్రింకర్ల రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. రైతులకు సకాలంలో ప్రభుత్వ పథకాలను అందచేయాలని అధికారుకు మంత్రి ఆదేశించారు. ఏపి సూక్ష్మనీటి సాగు పథకం ద్వార ఐదెకరాల లోపు రైతులకు 90శాతం రాయితీపై ఐదెకరాలు పైబడిన రైతులకు 70శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు అందచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్ప్రింకర్ల యూనిట్లను ఐదెకరాల లోపు రైతులకు 50శాతం రాయితీపై ఐదెకరాలు పైబడిన రైతులకు 45శాతం రాయితీపై అందచేయడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని చేసుకోవాలన్నారు.

## అశ్రునయనాలతో చల్లాకు అంతిమ వీడ్కోలు

**- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**
**- అంతిమ వీడ్కోలు పలికిన కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**









2లో

**అవుకు, నవంబర్4, ప్రభాతవార్త:** పెద్దాయనా చల్లా రామకృష్ణారెడ్డి మరణాన్ని కూడా తట్టుకుని నిలబడ్డ వ్యక్తి తండ్రి బాధ్యతలను తన భుజాల పై పెట్టుకుని కుదిరితే పరిగెత్తు లేకపోతే నడుచు అదిచేతకాకపోతే పాకుతూపో అంతేకాని ఒకే చోట బద్ధకంగా ఉండకు దేహానికి తప్పా తాగడానికి పనికిరాని సముద్ర కెరటాలు ఎగిసిఎగిసి పడుతుంటే తలుచుకుంటే ఏమైనా చేసే సత్తా మనకుందని తెలుసుకుని కాని కన్నీరు కారిస్తేకాదు చెమట చుక్క చిందిస్తేనే చరిత్ర రాయగలమని తెలుసుకుని ముందుకు సాగిన గొప్ప నాయకుడు ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి ఇకలేరు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య శుక్రవారం పూర్తయ్యాయి.అవుకు పట్టణంలోని చల్లా ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి బుధవారం అనారోగ్య కారణాలతో మరణించిన సంగతి తెలిసిందే.శుక్రవారం ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఎమ్మెల్సీ చల్లా అంత్యక్రియలు నిర్వహించారు.కుటుంబ సభ్యులు,రాజకీయప్రముఖులు తరలివచ్చి చల్లా భగీరథరెడ్డికి తుది వీడ్కోలు పలికారు.అలాగే ఎమ్మెల్సీ చల్లా అంతిమయాత్రకు అభిమానులు ,ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.వేలాదిగా వచ్చిన అశేష జనం దారిపొడవునా ఎమ్మెల్సీ చల్లాను ఆఖరి మజిలి వరకు సాగనంపారు.శుక్రవారం ఎమ్మెల్సీ చల్లా అంతిమయాత్ర ఎమ్మెల్సీ నివాసం నుండి అవుకు పట్టణంలోని సెంటర్,మండపం వీధి,మున్నా మార్కెట్,మార్కెట్,బస్టాండ్,తేరు,చల్లా ఫామ్‌హౌస్ వరకు సాగింది.దారిపొడవునా ఎమ్మెల్సీ పార్థివ దేహాన్ని చూడటానికి వేలాదిగా తరలివచ్చిన జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం భారీ బందోబస్తు దారిపొడవునా ఏర్పాటు చేసింది.అదే విధంగా చల్లా ఫామ్‌హౌస్ వద్దకు వచ్చిన అభిమానులు, జనాన్ని అదుపు చేయడానికి బారికేడ్లను ఏర్పాటు చేశారు.చల్లా ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్సీ చల్లాకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**కొద్దికాలంలోనే తండ్రి,కుమారు లను కోల్పోయిన చల్లా కుటుంబం :** కొద్దికాలంలోనే చల్లా కుటుంబం తండ్రి మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డిని మరియు కుమారుడు ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డిని కోల్పోవడంతో ఆ కుటుంబం శోకసంద్ర ంలో మునిగిపోయింది.చల్లా రామకృష్ణారెడ్డి కరోనాతో 2021సంవత్సరంలో మరణించారు.తండ్రి మృతితో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి చల్లా భగీరథరెడ్డిని 2021 ఫిబ్రవరి 25న వైఎస్సార్‌సీపీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖరారు చేశారు.

## గడప గడపలో .. సమస్యలను పరిష్కరించండి

**- ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పనులను పూర్తిచేయండి**
**- రాష్ట్ర అర్థికశాఖ మంత్రి బుగ్గన**

• వివరాలు 2లో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు

**నంద్యాల, నవంబరు 4, ప్రభాతవార్త:** జిల్లాలో శాసన సభ్యులు ప్రతిపాదించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని వాటిని రాష్ట్రస్థాయిలో ఫాలోఅప్ చేస్తామని సాధ్యం కాని పనులు మాదృష్టికి తేవాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సెంటనరీ హాలులో నియోజకవర్గాల అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతనిధులు, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని అధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ ఇడ, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య, ఇన్‌చార్జీ డిఆర్వో పాల్గొన్నారు. ఈసందర్భంగా బుగ్గన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక సమస్యలపై ప్రజలు ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులు, రహదారి పనులు, నాడు నేడు పనులు, వైద్యశాల మరమ్మత్తు పనులు, సిబ్బంది కొరత వంటి అంశాలపై చర్చించారు. కొలిమిగుండ్ల పిహెచ్‌సిని సిహెచ్‌సిగా అప్ గ్రేడ్ చేయాలని కోరారు. నందికోట్కూరు సమీపంలో 10 కోట్ల రూపాయల వ్యయంతో రిజర్వాయర్ నిర్మించారు కానీ సంబంధిత ఆయకట్టు భూములకు నీరు అందించాలని కోరారు. పొలాలకు వెళ్లె లింకురోడ్లు దెబ్బతిన్నాయని మరమ్మత్తులు చేయాలని కోరారు. నంద్యాల పట్టణం నుంచి వైయస్ఆర్‌నగర్, ఎస్ఆర్‌బిసి రోడ్డు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని పరిష్కరించాలని కోరారు.

# ఆదోని ఆర్టీసీ డిపోలో ఏం జరుగుతోంది....?

**- చిన్నచిన్న సమస్యలకు కార్మికులకు పనీస్‌మెంట్లు... సస్పెన్షన్ వేటు**

**- పెద్ద తప్పులకు డీఎం సెటిల్‌మెంట్లు - ఆ డిపోమేనేజర్ రూటే సెపరేటు**



**ఆదోనిలీగల్, నవంబర్04, ప్రభాతవార్త ;** రెండవ ముంబాయిగా పేరుగాంచిన ఆదోనిలోని ఆర్టీసీ డిపోలో రోజురోజుకు అవినీతి అక్రమాలు జోరుగా ఊపందుకున్నట్లు డిపోలో పనిచేస్తున్న కార్మికులు లబోదిబోమంటున్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ పదవి చాలా కీలకమైనదని ప్రజలందరికీ తెలిసిన విషయమే. కానీ ఆ కీలకమైన డీఎం పోస్టు పేరుతో ఆడిందే ఆట.. పాడిందే పాటగా అన్న చందంగా వ్యవహారం కొనసగితే... ఆర్టీసీ డిపో అధోగతి పాలైనట్లే. ఇటీవల ఐదు రోజులక్రితం జరిగిన ఓ సంఘటనకు డీఎం కార్మికునికి పనీష్‌మెంట్ ఇవ్వకుండా లాలూచి పడి మరలా ఆ కార్మికుడిని డ్యూటీకి పంపడం ఆర్టీసీ నిబంధనలకు విరుద్ధమేనని డిపోలో పనిచేస్తున్న కార్మికులు వాపోతున్నారు. కార్మికుల వివరాల మేరకు ఆదోని డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ రాజాసాహెబ్ ఐదు రోజుల క్రితం వీఎన్‌జీ-01 స్పెషల్ ఆఫ్ (డ్రైవర్) ఆదోని టూ కోసిగి రూటుకు వెళ్తూ సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా కోసిగి దగ్గర ఆర్టీసీ స్క్వాడ్ చూసి ఆ డ్రైవర్‌పై కేసు బుక్ చేయడం జరిగింది. డ్రైవింగ్ చేస్తూనే సెల్‌ఫోన్ మాట్లాడితే బస్సులో ఉన్న ప్రయాణికుల ప్రాణాల పరిస్థితి ఏంటి..? అని స్క్వాడ్ అధికారులు ఆ డ్రైవర్‌ను ప్రశ్నించారు. ఆ కేసు డీఎంకు పంపారు. దీంతో డీఎం తాను ఆడిందే ఆటగా పాటగా అనుకుని డీఎం, కర్నూలు ఆర్ఎం సంబంధమేమోగానీ ఆ డ్రైవర్‌తో కమిట్‌మెంట్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. రూ.30 వేలుకు సెటిల్‌మెంట్ అయినట్లు డిపోలోని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. ఆర్‌టీసీ స్క్వాడ్ తప్పు చేసిన కార్మికులపై కేసు నమోదు చేస్తే శిక్ష పడాలి కానీ సంబంధిత డీఎం ఆ కేసును గాల్లోకి వదిలేశాడు. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఆర్టీసీ ప్రయాణికులు సంక్షేమం, కార్మికుల సంక్షేమే ఆర్టీసీ ప్రధాన ధ్యేయం అన్న విషయాన్ని సంస్థ గుర్తుంచుకుంటే మంచిది.

## ఓవైపు నకిలీ విత్తనాలు..మరోవైపు అతివృష్టి

**(మొదటి పేజీ తరువాయి)** ఈ ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని టి.నారాయణపురంలో 429.09 హెక్టార్లు పత్తి పంటను సాగుచేయగా ఖగ్గల్లు 416.59,దిబ్బనదొడ్డి 446.59,కాచాపురం 80.38,రాంపురం 476.90,52-బసాపురం 1082.60,మాధవరం 3075.50,చెట్నహళ్ళి 1396.33,మంచాల 1313.99,కల్లుదేవకుంట 1659.80,సూగూరు 1930.03,రచ్చుమర్రి 2204.24,సు ంకేశ్వరి 1484.61,బూదూరు 1331.46,చిలకలడోణ 2277.30,వగరూరు 2063.19,సౌళహళ్ళి 1237.70,మాలపల్లి 1260.80,పరమాన్‌దొడ్డి 277.30,సింగరాజనహళ్ళి 421.45 మొత్తం మండలంలో 24865.85 హెక్టార్లలో పత్తిపంటను రైతులు సాగుచేసినట్లు అధికారులు గుర్తించారు.అయితే ఇందులో 50 శాతం కూడా పత్తిపంట దిగుబడులు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో 3500 ఎకరములు ఈఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు పంటలు నష్టపోయినట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు.గత నాలుగు రోజుల క్రితం మాధవరం రైతులు ప్రభుత్వం ఆదుకోవాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు పరిహారం అందించి ఆదుకుంటుందా లేక 2018నష్ట పరిహారం మంజూరు చేస్తామని రైతులకు హామీ ఇచ్చి నేటివరకు మంజూరు చేయలేని విధంగానే రైతులను పట్టించుకోవడం మానేస్తుందా వేచి చూడాల్సిందే.

## డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సద్వినియోగం చేసుకోండి



**(మొదటి పేజీ తరువాయి)** అనంతరం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఆస్పరి,దేవనకొండ మండలాల్లో 14మంది రైతులకు 10.96హెక్టార్లకు గాను రూ.15.49లక్షలు విలువగల డ్రిప్ పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పథక సంచాలకులు ఉమాదేవి,మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు,పథక సహాయ సంచాలకు రాజాక్రిష్ణారెడ్డి,ఆలూరు ఎంపిపి శ్రీరాములు,ఆస్పరి సొసైటీ చైర్మన్ గోవర్ధన్,మాజీ కన్వినర్‌రామాంజినేయులు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర,ఆస్పరి సొసైటీ సిఈఓ అశోక్,హొళగుంద మండల కన్వినర్ షఫీవుల్లా,హొళగుంద ఎంపిపి తనయుడు ఈసా,ఆలూరు మండల ఉద్యాన అధికారి ఇందిరా,జయరామి రెడ్డి,గ్రామ ఉద్యాన సహాయకులు,కంపెనీ ప్రతినిధులు,రైతులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దలో పోషకాహారం ఉండాలి : కలెక్టర్



**(మొదటి పేజీ తరువాయి)** ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షణ చేస్తూ మధ్యాహ్న భోజనం బాగుండే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు... సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవాన్ని నిలబెట్టుకోవాలని, పిల్లలతో ప్రతిరోజు పది నిమిషాలు మాట్లాడి, వారి బాగోగులు, సమస్యలు తెలుసుకుని, వారికి సరైన సలహాలు ఇచ్చి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో వెంట డీఈవో రంగా రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వేణు గోపాల్, తహసిల్దార్ రమేష్ బాబు, హెడ్మాస్టర్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో చల్లాకు అంతిమ వీడ్కోలు



**(మొదటి పేజీ తరువాయి)** ఎమ్మెల్సీ పదవి స్వీకరించడం మొదలుకుని అంకితభావంతో పనిచేస్తూ ఇలా అనారోగ్యంతో మృతి చెందడంతో చల్లా కుటుంబంలోని ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి తల్లి చల్లా శ్రీదేవి,భార్య చల్లా శ్రీలక్ష్మి,చల్లా రాజశేఖర్‌రెడ్డి,చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి,చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి,చల్లా అమర్‌నాథ్‌రెడ్డి,చల్లా ప్రభాకర్‌రెడ్డి,చల్లా రఘునాథరెడ్డిలు శోకసంద్రంలో ఉన్నారు.కన్నీటి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి : బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చల్లా కుటుంబానికి కాటసాని కుటుంబాల మధ్య ఎన్నో సంవత్సరాల నుండి మంచి సంబంధాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.అలాంటి కుటుంబంలో 2021లో చల్లా రామకృష్ణారెడ్డి మహమ్మారి కరోనాతో కోల్పోవలసి వచ్చిందని మళ్లీ 2022లో ఆయన కుమారుడు చల్లా భగీరథరెడ్డిని కోల్పోవడం చాలా బాధకరమైన విషయమని తెలియజేశారు.చల్లా కుటుంబానికి మనోధైర్యాన్ని దేవుడు ఇవ్వాలని ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాటసాని కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలియజేశారు.

## గడప గడపలో ..సమస్యలను పరిష్కరించండి

**(మొదటి పేజీ తరువాయి)** టిడ్కో గృహాలకు వెళ్లెందుకు రహదారి లేదని రహదారి ఏర్పాటుకు 25 సెంట్లు భూసేకరణ జరగాలని కోరారు. ఎమ్మెల్యేలు తమ సమస్యలను ఒకటొకటి వివరించారు. సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు కృషిచేయాలన్నారు. 13 సచివాలయల్లో వైద్యుల కొరత లేకుండా చూడాలని అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని వైద ్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు డిఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు..

**వందగల్లు(కోసిగి), నవంబరు 4, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించి ప్రభుత్వం సొంత భవనాలను మంజూరు చేసిందని ఐసిడియస్ సూపర్‌వైజర్ గురుశేఖరమ్మ తెలిపారు.. ఇందులో భాగంగా మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు, మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి సహకారంతో వారి సూచన మేరకు మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో ఉన్న 2వ అంగన్‌వాడీ కేంద్రానికి మంజూరైన భవన నిర్మాణానికి సంబందించి శుక్రవారం గ్రామ సర్పంచ్ కొరవాంజనమ్మ అధ్యక్షతన సూపర్‌వైజర్ భూమిపూజను నిర్వహించారు.. ఈ సందర్భంగా గురుశేఖరమ్మ మాట్లాడుతూ మండలానికి 6 అంగన్‌వాడీ నూతన భవనాలు మంజూరయ్యాయన్నారు.. ఇందులో భాగంగా వందగల్లుకు ఒక భవనం మంజూరు అయిందన్నారు.. అంతేకాక జంపాపురం, కోసిగి, అర్లబండ, దొడ్డి, దుద్ది గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సొంత భవనాలను మంజూరు చేసిందన్నారు.. ఒక్కో భవనానికి సంబందించి ప్రభుత్వం సుమారు రూ.7 లక్షల చొప్పున నిధులను స్త్రీ,శిశు సంక్షేమ శాఖ నుండి మంజూరైనట్లు వివరించారు.. ఇందులో భాగంగా వందగల్లు రెండవ కేంద్రానికి సంబందించి సొంత భవవనం మంజూరు అయిందన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరిత, లక్ష్మిదేవి, మల్లమ్మ, గ్రామ నాయకులు కాల్వ లక్ష్మయ్య, వెంకటరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు..



## డాక్టర్లు రాఘవరావు,హేమలత,హిమబిందు, సంధ్యారెడ్డిలకు ఘనంగా సన్మానం

**గోనెగండ్ల నవంబరు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా విధులు నిర్వహించి డాక్టర్లు బదలీ వెళ్లారు. డాక్టర్.రాఘవరావు ఓర్వకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి,డాక్టర్ హేమలత గార్గేయపురం ప్రభుత్వ ఆసుప్రతికి,డా.హిమబిందు కర్నూలు ప్రభుత్వ ఆసుప్రతికి,సంధ్యారెడ్డి కర్నూలుకు బదిలీ అయ్యారు.అలాగే ఆరోగ్యమిత్ర ఖాలీల్ కోడుమూరు ప్రభుత్వ ఆసుప్రతికి బదిలీ అయ్యారు.బదిలీ అయిన వారికి శుక్రవారం డాక్టర్ రాఘరామ్‌రెడ్డి, డాక్టర్ గయాజ్‌బేగం,డా. రజిని,డా,రవళి,డా.అపర్ణలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్లు రాఘవరావు,హేమలత,హిమబిందు,సంధ్యారెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి,బదిలీల్లో భాగంగానే వితర ప్రాంతాలకు వెళ్తున్నట్లు తెలిపారు. సిబ్బంది సాహకారం ఎప్పటికీ మరలేనిదని అన్నారు.అలాగే బదిలీపై గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్.రాఘురామ్‌రెడ్డి,డాక్టరు అపర్ణ,డాక్టరు.రవళి వచ్చిన వారికి కూడా స్వాగతం పలుకుతు వారికి సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో జగధీష్,ఖాలీల్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మిడుతూరు ముఖద్వారానికి బైరెడ్డి గ్రీన్ సిగ్నల్

**మిడుతూరు, నవంబర్04, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులోని బ్రహ్మంగారి మఠం వద్ద మూడు రహదారుల కూడలిలో భారీ ముఖద్వారం ఏర్పాటుకు ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి గాలిగోపుర దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డిలు తలెఇపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయమైన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ ప్రధాన రాజగోపురం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాగా ఆలయంలో గర్భగుడి పైన గర్భగుడి ముందు పైన తూర్పు ప్రధాన రహదారివైపు నూతన రాజగోపురం నిర్మాణంతో పాటు వీటన్నిటీ ప్రాధాన్యత తెలుపుతూ మూడు రహదారుల కూడలిలో భారీ ముఖద్వారం నిర్మాణం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. వీటన్నిటికీ బైరెడ్డి ఆమోదముద్ర తెలుపుతూ ఇచిచన రికమండేషన లెటర్ తిరుమల తిరుపతి దేవస్థానంకు అందజేస్తున్నామన్నారు. ఈ విషయం ఇప్పటికే టీటీడీ ఈఓ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో టీటీడీ పాలకవర్గం జరిగే కీలక సమావేశంలో ఈ నిర్మాణాలుసంబంధించిన నిధులకు ఆమోదముద్ర పడుతుందన్నారు. ఈ నిధుల విడుదలకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మరోసారి విరాళాలు సేకరించ టీటీడీకీ డిపాజిట్ చెల్లించాలని వారు అన్నారు. దీంతో దేవాలయం మిడుతూరు గ్రామం రూపురేఖలు ర్వాంగ సుందరంగా మారనున్నాయి.

## వర్గీకరణ చేతకాని ప్రభుత్వం మాదాశి కురువను ఎస్సీ జాబితాలో చేర్చడం ఎంతవరకు న్యాయం

**పత్తికొండ,నవంబర్4,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేయడం చేతకాని ప్రభుత్వానికి మాదాశి కురువను ఎస్సీ జాబితాలో చేర్చడానికి ప్రయత్నించడం ఎంతవరకు న్యాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ రవికుమార్,రాష్ట్ర నాయకులు రామకొండ వెంకటేష్‌లు,జిల్లా నాయకులు పులికొండలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికి సమాజంలో ఎస్సీ కులాల వారిని అంటరానివారిగా చూస్తున్నారని దళితుల పై దాడులు,ఆడబిడ్డల పై అత్యాచారాలు జరుగుతున్నా విచారణ పేరుతో చట్టాన్ని నీరుగారుస్తున్నారన్నారు.అగ్రవర్ణల వారిని ఎస్సీ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదాశి కురువ,మాదారి కురువ లేరని పక్క రాష్ట్రం తెలంగాణలోని గద్వాల జిల్లాలో మాదాశి కురువ,మాదారి కురువ కులాలకు చెందిన వారు ఉన్నారని ఏపీలో మాత్రం ఈ కులాలకు సంబంధించిన వారు లేరన్నారు.ఈ రాష్ట్రంలో కురుబ అనే వారు ఉన్నారు తప్పా వారు వక్రీకరించుకుని మాదాశి కురువ,మాదారి కురువ అని సర్టిఫికెట్లు పొందడం కోసం ప్రయత్నిస్తున్నారని తప్ప వీరి పూర్తి చరిత్రను తెలుసుకుని నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.ఈ రాష్ట్రంలో దళితులు తీవ్రంగా నష్టపోతున్నరన్నారు.కార్పొరేషన్ పేర్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం దళితులను ఇంకా పేదవారిగా చేసే ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు.ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి ఇతర పథకాలకు వాడుకుని దళితులను ఆర్థికంగా,రాజకీయంగా ఎదగనివ్వకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు.మన రాష్ట్రంలో మాదాశి కురువ,మాదారి కురువలను ఎస్సీ జాబితాలో చేరిస్తే అన్ని దళిత సంఘాలు ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని వారు హెచ్చరించారు.రాష్ట్రంలో ఉన్న దళిత సంఘాలన్నింటిని కలుపుకుని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలను దశలవారిగా చేపడతామని వారు హెచ్చరించారు.ఇప్పటికైనా మాదాశి కురువ,మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలన్న ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల అయిన దళితుల అభివృద్ధి కోసం ఎంటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు.కులాల మధ్య చిచ్చుపెట్టేందుకే మాదాశి కురువ,మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవా ్వలన్న ఉత్తరు ్వలు ఇచ్చిందని వారు ఆరోపించారు.

## వేగంగా పన్నులు వసూలు చేయాలి ; ఈఓపీఆర్‌డీ

**మిడుతూరు, నవంబర్04, ప్రభాతవార్త ;** మండలంలోని కనుమూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో పన్నుల వసూళ్లపై ఈఓపీఆర్‌డీ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటి పన్ను కుళాయి పన్ను వసూళ్ల వేగంగా చేపట్టాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వాయించకుండా సంబంధాలు పన్నులు వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉన్నతాధికారులు సూచించిన సమయంలోగా పన్ను వసూళ్ల కార్యక్రమం పూర్తి చేయకపోతే చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్‌సింగ్, సర్పంచ్ జీవరత్నం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపద మిత్రలకు 7 నుంచి శిక్షణ

**కర్నూలు జిల్లా పరిషత్, నవంబర్ 4, ప్రభాతవార్త :** ఆపద సమయంలో విపత్తులను ఎదుర్కొనుటకు కమ్యూనిటి వాలంటీర్లు, ఆశా కార్యకర్తలను సంసిద్ధత చేసేందుకు ఎపిఎస్ఐఆర్‌డిపిఆర్, ఎపిఎస్‌డిఎంఎ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు కర్నూలు జిల్లా పరిషత్ సిఈఓ నారసరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నిక చేయబడిన 150 మందిమిత్రలకు ఒక్కో బ్యాచ్‌లో 50 మంది చొప్పన మొత్తం 3 బ్యాచికి 12 రోజుల పాటు జిల్లా పరిషత్‌లోని డిపిఆర్‌సిలో ర్వహిస్తునట్లు పేర్కొన్నారు.మొదటి బ్యాచ్ ఈ నెల 7 నుంచి 18 వరకు కర్నూలు రూరల్, అర్బన్, కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాలమిత్రలకు ఉంటుందన్నారు. 2,3 బ్యాచ్‌లకు ఈ నెల 19 నుంచి 30వ తేది వరకు ఆదోని, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, గోనెగండ్ల,హాలహర్వి, హొళగుంద, కోసిగి, కౌతాళం,క్రిష్ణగిరి, మద్దికెర, మంత్రాలయం, నందవరం, పత్తికొండ, పెద్దకడబూరు, తుగ్గలి, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాలలకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

## చెట్టు కొట్టారు సరి..మరి తొలగించారా..!

**చిప్పగిరి,నవంబరు 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో బస్టాండ్ ఆవరణలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ తీగలు అడ్డంగా ఉన్నాని బుధవారం చెట్ల కొమ్మలను కొట్టివేశారు. ఈ కొట్టేసిన కొమ్మలు రోడ్డుకు అడ్డంగా ఉన్నప్పటికీ వాటిని తొలగించలేదు. ఈ చెట్టు కొమ్మలు పడి ఉన్న పరిధిలోని కెనరా బా ్యంకు, మీసేవా,ఫోటో స్టూడియో ఉండడంతో అధికంగా జనసంచారం ఉంటుందని అయినప్పటికీ పట్టీపట్టన్నట్లుగా తిరుగుతున్నారని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ఎవరు భాద్యత వహిస్తారని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు.

## కర్నూలు సర్వజన వైద్యశాల నందు పలు విభాగాల రౌండ్స్



**కర్నూలుక్రైమ్,నవంబర్,ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు పలు విభాగాల రౌండ్స్ నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్ డా.నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని గైనిక్ ఓపి విభాగం నందు వైద్యులు మరి యు సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని రౌండ్స్ నిర్వహించేసమయంలో గైనిక్ విభాగం నందు సందర్శించిన అనంతరం అక్కడున్న పేషెంట్లతో ఆరా తీయగా 11 గంటల వరకే ఓపిలను ఇవ్వడం ఆపేస్తున్నట్లు తెలుసుకున్నారు.అనంతరం ఇకపై నుంచి టికెట్స్ 1ఒంటిగంట వరకు ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు.ప్రతిరోజు ఓపి విభాగాల్లో మధ్యాహ్నం 2గంట॥ల వరకు ఓపి విభాగాల్లో డాక్టర్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.గైనిక్ వైద్యులు లేకపోవడం పై వారికి మెమోలు జారీ చేస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం గైనిక్ ఫిఫ్త్ యూనిట్ ఓపి విభాగంలో అసిస్టెంట్ అసోసియేషన్ గైనిక్ పిజిఎస్ లేకపోవడం పై విచారణకు ఆదేశించారు.ఆసుపత్రిలోని ప్రతిరోజు ఓపిలకు పేషెంట్లు వస్తుంటారు.వారికి ఇబ్బంది కలగకుండా వైద్యులు అందుబాటులో ఉండాలని లేనియడల లేని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాము సిబ్బంది హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెషిన్ లెర్నింగ్‌పై సదస్సు



**కర్నూలు విద్య, నవంబరు 4, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయంలో కప్యూ ్యటర్‌పైన అండ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ల అధ్వర్యంలో హ్యాండ్స్ అన్ మెషిన్ లెర్నింగ్ విత్ పైథాన్ అనే అంశంపై వర్కుషాపు నిర్వహించారు. జెఎన్‌టియుఎ పులివెందుల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.మురళీ మెషిన్ లెర్నింగ్ టెక్నాలజిపై అవగాహన సదస్సు, ఉపాధి అవకాశాలను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ సంజీవరావు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు అధునిక టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌యు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి కృష్ణారెడ్డి,ఆర్‌యు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హరిప్రసాద్‌రెడ్డి,కంప్యూటర్ సైన్స్ కో-ఆర్డినేటరు డా.జి.రవికుమార్, కంప్యూటర్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి

**కర్నూలు న్యూసిటి, నవంబరు 4, ప్రభాతవార్త:** గంజాయి డ్రగ్స్ మాఫియాను ఆరికట్టి యువత భవిష్యత్తును కాపాడాలని, టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో విలేఖరుల సమావేశం వెల్లడించారు. ఈసందర్భంగా వారు జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్ మాట్లాడుతూ టిడిపి హయాంలో రాష్ట్రంలో గంజాయి అనే పదం వినిపించకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటే గంజాయి, డ్రగ్స్, నకిలీ మద్యం మాఫియాలకు అడ్డాగా మారిందని, రాష్ట్ర ప్రజలు దోచుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ రవాణాలో ఏపీ మొదటిస్థానంలో ఉందని పేర్కొన్నారు. 2021లో దేశవ్యాప్తంగా 7,49,761 కిలోల గంజాయి పట్టుబడితే అందులో 2,00,588 కిలోలు మనరాష్ట్రంలోనే పట్టుబడింది. మత్తు పదార్థాలకు బానిసలై రాష్ట్రంలో 2021లో 571 మంది అత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి నివేదిక తెలిపింది. గతంలో ముంద్రా పోర్టులో అఫ్ఘనిస్తాన్ నుండి ఇరాన్ ద్వారా బెజవాడలో అషి ట్రేడింగ్ కంపెని పేరుతో రవాణా చేస్తున్న 72 వేల కోట్ల పెరాయిన్ పట్టుబడింది. ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తు అన్నపూర్ణగా పేరుపొందిన ఆంధ్ర ప్రదేశ్ ఈరోజు గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారిందని అవేదన చెందారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజార్ అన్న,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలకు రూ.50 వేలు జరిమానా

**నందికొట్కూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలో అధిక లోడుతో వెళుతున్న ఆటోలను శుక్రవారం ఆర్టీఓ తిమ్మరుసునాయుడు తనిఖీలు చేసి మూడు ఆటోలకు రూ.50వేలు జరిమానా వేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు స్తాయికి మించి ప్రయాణికులను ఎక్కించు కోవడం వలన ఇబ్బందులు ఎదురు అవుతాయని, చాల సార్లు కౌన్సిలింగ్ ఇచ్చిన ఆటో కార్మికులు మారడంలేదన్నారు. ప్రతి ఆటో కార్మికుడు సంభంధిత సర్టిఫికెట్లను దగ్గర పెట్టుకొని నిభంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు.

## జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**గూడూరు, నవంబర్ 4 (ప్రభాతవార్త) :** జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం డివైఎఫ్ఐ మండల శాఖ ఆధ్వర్యంలో 42 ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాలకే పెద్ద పీఠవేసిందన్నారు. దీంతో ముఖ్యమంత్రి పరిశ్రమల సంక్షేమాన్ని మరిచారని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వ శాఖలలో ఖాళీలను భర్తి చేస్తానని హామిఇచ్చిన ముఖ్యమంత్రి అధికారం రాగానే హామీలను మరిచారని విమర్శించారు. జిల్లాలోని పత్తికొండ ప్రాంతంలో టమోట పంటను అధికంగా సాగు చేస్తున్నారని ఎంతో కాలం నుంచి అక్కడ టమోట జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఆదోనిలో పత్తి జిన్నింగ్, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పరిశ్రమ,కర్నూలు రైల్వే వ్యాగిన్‌ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఓర్వకల్లులో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న 106 చెరువులకు హంద్రీ నదీ పథకం ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి మోహన్, మధు,వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, రమేష్, విశ్వనాథ్, ప్రభుదాస్, మారెప్ప, భాష తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**కోడుమూరు, నవంబర్ 4 , (ప్రభాతవార్త) :** అవినీతి నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా శుక్రవారం స్థానిక సాయిరాం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు జిల్లా విజిలెన్సు ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విజిలెన్సు డిఎస్పీ పి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న అవినీతిని కూకటి వేళతో పెకలించాడానికి విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పిస్తేనే రాబోయే రోజుల్లో ఆశించే ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నాయన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు, గ్రామ స్థాయిలో ఉండే ప్రజల్లో అవగాహన కల్పిప్పించేందుకు ప్రభుత్వం అవగాహన సదస్సులను రూపొందించందన్నారు. అనంతరం సమావేశంలో అవినీతి నిర్మూలనపై విద్యార్థులకు వచ్చిన సందేహాలను విజిలెన్సు అధికారులు సమాధానం ఇచ్చారు. అనంతరం విద్యార్థులు అవినీతి నిర్మూలనపై పెద్ద ఎత్తున ప్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు అవినీతి నిర్మూలన అందరి భాద్యత అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్సు సి ఐ కేశవరెడ్డి, కళాశాల కరస్పాడెంట్ రామచంద్రారెడ్డి, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ - ఐదు ఆటోల పై కేసు నమోదు

**బేతంచెర్ల,నవంబర్4,ప్రభాతవార్త:** మండలంలో నిత్యకృత్యంగా మారిన రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వివిధ కూడళ్లల్లో ఎస్ఐ శ్రీనివాసులు వాహనాల తనిఖీ చేశారు.వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల ఆటోలను పరిశీలించిన ఎస్ఐ నిబంధనల కంటే అధికంగా ప్రయాణికులను ఎక్కించుకున్నారని ఐదు ఆటోల పై కేసు నమోదు చేశారు.నిబంధనలను అతి క్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులను ఎస్ఐ హెచ్చరించారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్థలవివాదాన్ని సాకు చూపెట్టి మాజీ మంత్రిని అరెస్టు చేయడం దారుణం

**:- బిసి సంఘం నాయకుడు,సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు**

**ఆలూరు,నవంబరు 4,ప్రభాతవార్త :** బిసి సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడిని సెంటు భూమి స్థల వివాదాన్ని సాకుగా చూపెట్టి అరెస్టు చేయడం దారుణమని బిసి సంఘం నాయకుడు,సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎంత దిగజారిపోయిందో అయ్యన్నపాత్రుడిని అరెస్టు చేయించడం ద్వారా స్పష్టమైందన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేసిందని మండిపడ్డారు. అయ్యన్నపాత్రుడిని తెల్లవారుజామున వందమంది పోలీసులు గోడలు దూకి అరెస్టు చేయడం అమానుషమని అలాగే ఆయన చిన్న కుమారుడిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అక్రమ అరెస్టులు చేస్తున్న పోలీసులపై న్యాయస్థానాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నిష్కల్మషంగమైన వ్యక్తి నిక్కచ్చిగా మాట్లాడే అయ్యన్నపాత్రుడి అరెస్టును ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు.

## ఏపిడబ్ల్యుజె మండల నూతన కమిటీ ఎన్నిక

**హాలహర్వి,నవంబరు 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలో శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఏపిడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు,ఆలూరు నియోజకవర్గ జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్,సలహా కార్యదర్శి శ్రీధర్,జిల్లా కో ఆర్డినేటర్ సుంకన్నల ఆధ్వర్యంలో హాలహర్వి ఏపిడబ్ల్యుజె మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ కమిటీ ముఖ్య ఉద్దేశ్యం మండలంలో ఉన్న విలేకర్లతో సంప్రదించి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. హాలహర్వి మండల ఏపిడబ్ల్యుజె అధ్యక్షుడిగా ఎన్ ప్రసాద్ (సూర్య),ప్రధాన కార్యదర్శిగా ఎం ఉమాపతి(వార్త),కోశాధికారి నాగరాజు (ఆంధ్రజ్యోతి),గౌరవ ప్రధాన అధ్యక్షుడిగా గాదిలింగ(ఈనాడు),ఉపాధ్యక్షులుగా సిద్దలింగ అధిపతి'రమేష్ (రాజాన్యూస్),సహాయ కార్యదర్శిగా వీరభద్ర (ప్రజాశక్తి), కార్యవర్గ సభ్యులుగా ప్రసాద్,వీరేష్,మల్లి, జనార్థన్,లక్ష్మణ్,పుల్లయ్యశెట్టిలను ఎన్నుకోవడం జరిగింది.

## ఆలూరు మార్కెల్‌యార్డు చైర్మన్ పదవి దళితులకు కేటాయించాలి

**చిప్పగిరి,నవంబరు 4,ప్రభాతవార్త :** ఆలూరు మార్కెల్‌యార్డు చైర్మన్ పదవిని దళితులకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఖాజీపురం రామాంజనేయులు కోరారు. శుక్రవారం చిప్పగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలూరు మార్కెల్‌యార్డు చైర్మన్ పదవి ఇప్పటివరకు ఎస్‌సిలకు కేటాయించలేదన్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారే పదవులను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. తుగ్గలిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రారంభ కార్యక్రమం ఈనెల 10న జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆదోని,ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల నుండి దళితులు విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

## 16న జరిగే సత్యాగ్రహాన్ని జయప్రదం చేయాలి

**హొళగుంద,నవంబరు 4,ప్రభాతవార్త :** శ్రీభాగ్ ఒప్పందం అమలుకై 16న విజయవాడలో జరిగే రాయలసీమ సత్యాగ్రహాన్ని జయప్రదం చేయాలని ఆర్‌సిసి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ(ఆర్‌సిసి) ఆధ్వర్యంలో హెబ్బటం నుండి హొళగుంద వరకు ప్రచార యాత్ర నిర్వహించారు. హెబ్బటంలో ప్రచారయాత్రను ప్రారంభిస్తూ ఆర్‌సిసి నాయకులు ఎల్లార్తి అర్జున్ మాట్లాడారు. శ్రీభాగ్ ఒప్పందం జరిగి నేటికి 85సం॥లు గడుస్తున్నా అమలుకు నోచుకోకపోవడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఈ ఒప్పందం ప్రకారం నదుల నీళ్లలో వాటా,విద్యలో సమాన వాటా,శాసనసభలో సమాన వాటా,కర్నూలులో రాజధాని ఏర్పడుతుందని అన్నారని అందుకే మనం ఈ ఒప్పందం అమలు కోసం విజయవాడలో జరిగే సత్యాగ్రహంలో పాల్గొనాలని కోరారు. హెబ్బటం నుండి బయలుదేరిన యాత్ర లింగదహళ్లి మీదుగా హొళగుంద చేరుకుంది. హొళగుంద వీధుల్లో నినాదాలతో ప్రచారం నిర్వహించారు. వాల్మీకి సర్కిల్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకున్న యాత్రనుద్దేశించి ఆర్‌సిసి ఆలూరు నాయకులు సుధాకర్ మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ శ్రీభాగ్ ఒప్పందం జీవనాడి వంటిదని ఆ ఒప్పందం అమలైతే రాయలసీమ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందనా న్నరు. అందుకోసం పార్టీలకతీతంగా ప్రతిఒక్కరు ఈ నెల 16న విజయవాడలో జరిగే సత్యాగ్రహానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. సీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమకు యూనివర్సిటీ రావాల్సి ఉండగా దానిని వైజాగ్‌కి తరలించిన ఘనత కోస్తా పెద్దలదన్నారు. ఈ కార్యక్రమంలో హొళగుంద మండల వాల్మీకి యువకులు వీరేష్, తిక్కస్వామి,టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మల్లి,సిద్దు, వెంకటేష్,దొర్నాల షేక్షావలి తదితరులున్నారు.

## వీరన్ననాయుడుకు మద్దతు తెలిపిన బిటి నాయుడు

**ఆదోని,నవంబరు 4,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆదేశిస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న సీనియర్ న్యాయవాది, బిసి సామాజిక వర్గానికి చెందిన వీరన్ననాయుడుకు టిడిపి మాజీ ఎమ్మెల్సీ బిటి నాయుడు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో బిటి నాయుడు మాట్లాడుతూ నా తమ్ముడు వీరన్ననాయుడుకి ఆలూరు సీటు తెప్పించుకునే భాధ్యత..గెలిపించుకునే భాధ్యత..నాదేనని తెలిపారు. తెదేపాలో బిసిలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌పై తప్పుడు వాఖ్యాలపై క్షమాపణ చెప్పాలి

**నంద్యాల హాస్పటల్, నవంబరు 4, ప్రభాతవార్తః** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ వాస్తవాలు మాట్లాడితే కొందరు తప్పుడు వ్యాఖ్యాలు చేస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి సొగరాజు మునయ్య పేర్కొన్నారు. 1932వ సంవత్సరంలో బ్రిటిష్ పాలకులు కమ్యూనల్ అవార్డు ద్వారా దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ప్రకటిస్తే ఆ వార్త విని జీర్ణించుకోలేక దళితుల రాజ్యాధికార హక్కులను కాలరాసిన ఎంకె గాందీ గురించి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. ఎస్సీ కులాల వారికి ఒపిక ఉన్నంత వరకు మౌనగానే ఉంటారన్నారు. 1991లో చుండురులో రెడ్లు, తెగలు, ఏకమై దాడి జరిగినప్పుడు దళిత సోదరులు వీరోచితంగా పోరాడినారని గుర్తుచేశారు. ఆత్మగౌరవ ఉద్యమ విజయాలకు చిహ్నంగా ఈజాతి నిలిచిందని పేర్కొన్నారు. సమావేశంలో మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి మృతికి సీపీఐ నేతల సంతాపం

**బనగానపల్లె, నవంబర్4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి మృతి ఈ ప్రాంత ప్రజలకు,బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని సీపీఐ నేతలు సంజీవులు,శివయ్య,గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కాలింగిరి రాముడు మరియు ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.బాలకృష్ణలు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి మరియు ఎమ్మెల్సీ భగీరథరెడ్డి అనతి కాలంలోనే మృతి చెందడం ప్రజలకు తీరనిలోటన్నారు.రాజకీయ రంగంలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి తమదైన ప్రత్యేక ముద్రను చల్లా రామకృష్ణారెడ్డి నెలకొల్పడన్నారు.తండ్రి మరణానంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవిని భగీరథరెడ్డికి కల్పించారని అయితే అనారోగ్యంతో భగీరథరెడ్డి మృతి చెందడం విచారకమని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు శివనాగయ్య,లక్ష్మిమద్దిలేటి, రైతు సంఘం నాయకులు ఇమామ్ పాల్గొన్నారు.

## అకాలవర్షాలతో రైతన్న కుదేలు

**బండిఆత్మకూరు, నవంబరు 4, ప్రభాతవార్తః** ప్రకృతి వైపరిత్యాలు ఒకవైపు మరోవైపు చీడపీడలు, దోమల వల్ల వరిపంటను సాగుచేసిన రైతన్నలు కుదేలు అవుతుంటే పంటచేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల వరిపంట నేలపాలయిందని రైతన్నలు అవేదన వ్యక్తం చేశారు. బండిఆత్మకూరు మండలంలోని ఏ కోడూరు, ఈర్నపాడు మణికంఠాపురం తదితర గ్రామాల్లో రైతులు వరిపంటలు పండిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల వరిపంట పూర్తిగా నేలమట్టం అయింది. గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులకు ప్రకృతి వైఫరిత్యాల వల్ల నష్టం వాటిల్లడం ద్వారా రైతులు అప్పుల బాధతో అల్లాడుతున్నారు. ఒక ఎకరా వరిపంటకు రూ.50 వేలు ఖర్చు అవుతుందని అకాల వర్షాల వల్ల ఈఖర్చులు ఏవిధంగా తీర్చుకోవాలో తెలియక అత్మహత్యలే శరణ్యమంటున్నారు. శుక్రవారం రైతుసంఘం, ప్రజాసంఘం నాయకులు సుబ్బరాయుడు, రత్నమయ్య, డేవిడ్ దెబ్బతిన్న వరిపంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న రైతులను అదుకోవాలని ఆర్‌బికెల ద్వారా పంట పొలాలను సర్వే చేయించి నష్టపోయిన రైతన్నలను అదుకోవాలని వారు ఈసందర్భంగా కోరారు. అరకొర పండిన పంటలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

## కర్నూలులో సిబిఐ కోర్టు ప్రారంభం



సిబిఐ కోర్టు విధుల్లో పాల్గొన్న న్యాయమూర్తులు

**కర్నూలు న్యూసిటి, నవంబరు 4, ప్రభాతవార్తః** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అదేశాల మేరకు నేడు శుక్రవారం కర్నూలులో సిబిఐ కోర్టు ప్రారంభించారు. ఈసందర్భంగా సిబిఐ కోర్టు న్యాయమూర్తి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు అదేశాల మేరకు విశాఖ నుంచి కర్నూలుకు తరలివచ్చిన సిబిఐ రెండవ అదనపు కోర్టు నేడు మున్సిఫ్ కోర్టు అవరణ నుంచి తన విధులు ప్రారంభించినట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాలకు చెందిన ఉమ్మడి నాలుగు జిల్లాల సిబిఐ కేసులను ఈకోర్టులో విచారణ జరుపుతున్నట్లు సిబిఐ కోర్టు న్యాయమూర్తి తెలిపారు. ప్రజలకు న్యాయమైన సేవలు అందించడంలో న్యాయమూర్తులు ఎప్పుడు ముందుంటారన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**బండిఆత్మకూరు, నవంబరు 4, ప్రభాతవార్తః** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని బండిఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చుచేసి కార్పొరేట్ అసుపత్రులకు దీటుగా అత్యాధునిక వైద్య పరికరాలను ప్రభుత్వాసుపత్రిలో సమకూర్చడం జరిగింద న్నారు. ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, వైద్యాధికారి కిరణ్‌కు మార్, స్థానిక గ్రామ సర్పంచ్ ఎండూరి సరిత, వెంగళరెడ్డిపేట సర్పంచ్ పల్లె నాగమణి పాల్గొన్నారు.

## వలసలు నివారించి..జాబ్‌కార్డు కలిగివున్న ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించండి



**ఆలూరు,నవంబరు 4,ప్రభాతవార్త :** వలసలు నివారించి..జాబ్‌కార్డు కలిగివున్న ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని సిఎల్‌ఆర్‌సి కార్యాలయం నందు ఉపాధి హామీ పథకంపై ఆలూరు,పత్తికొండ క్లస్టర్ల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో ఉపయోగపడే పనులను గుర్తించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను అడిగిన వారందరికి పనులు కల్పించి వలసలు వెళ్లకుండ చూడాల్సిన భాద్యత ఫీల్డ్,టెక్నికల్ అసిస్టెంట్లపై ఉందన్నారు. అలాగే ప్రతిఒక్కరు తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నవంబరు 15వ తేదీకల్లా గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వార మస్టర్ల హాజరును ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. 2021లో ఉపాధి హామీ పథకం పనులను కల్పించడంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఏపిఓ,టెక్నికల్,ఫీల్డ్ అసిస్టెంట్లకు పిడి చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి సలీంభాషా,డివిఓ మూర్తి,భాస్కర్‌నాయుడు, ఏపిడిలు సురేష్‌బాబు,పద్మావతి, క్రిష్ణమోహన్,ఎంపిడిఓలు అల్లాబకాష్,ఆంతోని,రాజేంద్రప్రసాద్,ఏపిఓలు హేమసుందర్,మాధవ శంకర్,శ్రీనివాసులు,ఈసి తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**గడివేముల, నవంబర్04, ప్రభాతవార్త ;** పవర్ గ్రిడ్ ఓర్వకల్‌లో ప్రతి సంవత్సరంలాగే ఈ యేడాది విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అవినీతి నిర్మూలనకు చేపట్టాల్సిన మార్గదర్శకాలను సూచించారు. అలాగే పవర్ గ్రిడ్ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సంస్థ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అవినీతికి వ్యతిరేకంగా చేపట్టాల్సిన చర్యలు అనే అంశంపై వ్యాసరచన, పేయింటింగ్ మరియు డిబేట్ అనే పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సంస్థ ఉన్నతాధికారులు ఎన్.సి.రమేషన్, సీనియర్ జి.ఎం, తోటి ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

## పట్టభద్రులారా మేల్కోండి

**దేవనకొండ,నవంబరు 4,ప్రభాతవార్త :** పట్టభద్రులు మేల్కొని తమ ఓటు హక్కును నవంబరు 7వ తేదీలోపు నమోదు చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి వీరశేఖర్,ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం నర్సారావులు అన్నారు. శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపైన గర్జించే పోతుల నాగరాజు,ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే కత్తి నరసింహారెడ్డిలకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేవనకొండలోని ఆర్టీసి బస్టాండ్,ఏపిజిబి బ్యాంకు పరిసరాల నందు,వ్యవసాయ ఏఈ కార్యాలయం,ప్రభుత్వ కార్యాలయాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నందు నిరుద్యోగులను,ఉపాధ్యాయులను కలిసి మార్చిలో జరగబోయే ఎన్నికల నందు తమ అమూల్యమైన ఓటు వేసేందుకు ముందుగా ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అశోక్,యూసుఫ్,పరమేష్, బజారి,కెపి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం రిపోర్టును బహిర్గతం చేయండి

– ఏపీ రైతుసంఘం నాయకుల డిమాండ్

**పాణ్యం, నవంబర్04, ప్రభాతవార్త ;** నంద్యాల జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం తమ రిపోర్టును వెంటనే బహిర్గతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, పాణ్యం మండల నాయకులు కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ఆలస్యం చేయకుండా శాస్త్రవేత్తల బృందం పర్యటన సందర్భంగా పరిశీలించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వెంటనే రిపోర్టును బహిర్గతం చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల వల్ల పంటలు నష్టపోయిన ప్రతిరైతుకు పత్తి పంటకు ఎకరాకు రూ.70 వేలు నష్టపరిహారంగా ఇవ్వాలని, పంట బీమా సౌకర్యం కల్పించాలని, నకిలీ విత్తనాలు విక్రయించిన అన్ని కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రిపోర్టు ప్రకటించడం ఆలస్యం కావడం వల్ల రైతాంగానికి పలు రకాల అనుమానాలు కలుగుతున్నాయన్నారు. రిపోర్టు ప్రకటిస్తే కనీసం రబీ పంటనైనా వేసుకుని రైతాంగం బాగుపడతారన్నారు. ఆలస్యంకావడం వల్ల ఏ పంట వేసుకోవాలో దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉన్నారన్నారు. కావునా జిల్లా వ్యవసాయ అధికారులు వెంటనే రిపోర్టు బహిర్గతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**ఓర్వకల్, నవంబర్04, ప్రభాతవార్త ;** మండలంలో నెలకొన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మూడు నాలుగు ఐదు తరగతులు హైస్కూల్‌లో విలీనాన్ని ఆపాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీవైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నన్నూరుబంగ్లా ఏరియాలో డీవైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి రాము జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.నాగన్న, రైతుసంఘం మండల అధ్యక్షులు మధుసూదన్, డీవైఎఫ్ఐ గ్రామ నాయకులు సాంబశివుడు, కృష్ణ, బాషా, గంగాధరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్ మండలం పరిశ్రమల హబ్‌గా ఏర్పాటు చేసి రైతుల భూములను 30 వేల దాకా ప్రభుత్వం తీసుకుని వివిధ పరిశ్రమలు సోలార్ రక్షణ పరిశోధన కేంద్రం స్టీల్ ప్లాంట్ ఏపీఐఐసీ కొరకు కేటాయించారని, అయితే ఏ ఒక్క పరిశ్రమలో స్థానికంగా వేలాదిమంది చదువుకున్న యువకులు ఉన్న ఉద్యోగాలు కేటాయించకుండా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఉద్యోగాలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చదువుకున యువకులకు మండలంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ 42 సంవత్సరాలుగా విద్యా ఉపాధి కోసం నిరంతరం పోరాడుతుందని యువకులు డీవైఎఫ్ఐ సంఘంలో చేరి రాబోయే తరాల భవిష్యత్ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు మోసంబాషా, బషీర్, రోశన్న పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**ఓర్వకల్, నవంబర్04, ప్రభాతవార్త ;** పవర్ గ్రిడ్ ఓర్వకల్‌లో ప్రతి సంవత్సరంలాగే ఈ యేడాది విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అవినీతి నిర్మూలనకు చేపట్టాల్సిన మార్గదర్శకాలను సూచించారు. అలాగే పవర్ గ్రిడ్ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సంస్థ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అవినీతికి వ్యతిరేకంగా చేపట్టాల్సిన చర్యలు అనే అంశంపై వ్యాసరచన, పేయింటింగ్ మరియు డిబేట్ అనే పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సంస్థ ఉన్నతాధికారులు ఎన్.సి.రమేషన్, సీనియర్ జి.ఎం, తోటి ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులకు సెంట్రల్ విజిలెన్స్‌పై అవగాహన

**వెల్దుర్తి, నవంబర్4,ప్రభాతవార్త :** స్థానిక సత్యసాయి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు సెంట్రల్ విజిలెన్స్‌పై శుక్రవారం ఏపిజిబి (ఆంద్రప్రగతి గ్రామీణ బ్యాంక్)వెల్దుర్తి శాఖ ఆధ్వర్యంలో బ్యాంక్ పీల్డుఆఫీసర్లు రుషేంద్రబాబు,లింగన్నలు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఆ పాఠశాలలో అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతి రహిత భారతదేశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి మొదటి ముగ్గురు విజేతలకు వారు బహుమతులు అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ సూచనల మేరకు అక్టోబర్31 నుంచి నవంబర్6 వరకు సెంట్రల్ విజిలెన్స్ అవగాహన వారాన్ని పాటిస్తున్నామన్నారు.ఈ సంవత్సరం థీమ్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గఫూర్,స్వామిరెడ్డి,బ్యాంక్ సిబ్బంది హరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన కలుగోట్ల జడ్పీ పాఠశాల విద్యార్థులు

**వెల్దుర్తి,నవంబర్4,ప్రభాతవార్త :** ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన మండల,తాలుకా స్థాయిలో జరిగిన పోటీల్లో కలుగోట్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచి జిల్లాస్థాయి పోటీలకు 20 మంది ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం రమేష్‌బాబు తెలిపారు.ఈ సందర్బంగా వారు శుక్రవారం విద్యార్థులను గ్రామపెద్దలు, విద్యాకమిటీ ఛైర్మెన్‌తో కలిసి అభినందించారు.పత్తికొండలో జరిగిన క్రీడలలో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,త్రోబాల్ ఆటల్లో ప్రతిభ కనపరిచారన్నారు.కబడ్డిలో మనోహార్,మధు,జితేంద్ర,భాను,గీత,లక్ష్మిలు, ఖోఖోలో సుకిత,మమత,క్రిష్ణవేణి,పవన్,క్రిష్ణమోహన్,త్రోబాల్‌లో రామంజి,రవితేజ,త్రిమూర్తి,కుమారి,భాగ్యలక్ష్మీ,శైలజ,జయలక్ష్మీ,భాను,రాజ్‌కుమార్,మోహన్‌లు రాణించారన్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యేలా పిఇటి ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు జనార్థన్‌రెడ్డి,సురేష్‌రెడ్డి,విద్యాకమిటీ ఛైర్మెన్ బోయక్రిష్ణుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పుసుల్తాన్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

**ఆదోని,నవంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం టిప్పుసుల్తాన్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ముస్లిం మైనార్టీ నాయకులు,జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ జయంతిని కర్ణాటకలో ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించారని ఆంధ్రప్రదేశ్‌లో కూడ అసెంబ్లీ,పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసి సెలవుదినంగా ప్రకటించాలని ప్రధాని మోడీ,ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలను కోరారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిని తరిమికొట్టారన్నారు. ప్రస్తుతం కూడా ప్రపంచంలో టిప్పుసుల్తాన్‌కు ఓ చరిత్ర ఉందన్నారు. అదేవిధంగా టిప్పుసుల్తాన్ జయంతి సందర్బంగా ఈ నెల 10న పట్టణంలోని తిక్కస్వామి దర్గా పక్కన టిప్పుసుల్తాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిప్పుసుల్తాన్ జయంతి సందర్బంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు సుపరిపాలన అందించిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కూడ సెలవుదినంగా ప్రకటించాలని ఆయన కోరారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో మాజీ డిప్యూటి కమిషనర్ పూజలు

**మహానంది, నవంబరు 4, ప్రభాతవార్తః** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం మాజీ డిప్యూటి కమీషనర్ శివాజీ కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలంకార మండపంలో వేదపండుతు అశీర్వవచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకరు అవధాని, పాల్గొన్నారు.

## డీఈఓ అక్రమ బదిలీలను ఖండిస్తున్నాం

**ఆదోనిలీగల్, నవంబర్04, ప్రభాతవార్త ;** డీఈఓ అక్రమ బదిలీలను ఖండిస్తున్నామని, డీఈఓలను బదిలీ చేయవద్దని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నెల్లూరు జిల్లాల డీఈఓలను నకిలీ ఓట్లకు అడ్డుగోడలా ఉన్నారని బదిలీ చేయడం అన్యాయమన్నారు. డీఈఓలను బదిలీ చేయడం వల్ల నకిలీ ఓట్లను అరికట్టలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి బదిలీలను వెంటనే ఆపాలని కోరారు. నాయకులు రామాంజనే యులు, వీరచంద్ర యాదవ్, సుంకన్న, బసవరాజ్, అనిల్‌కుమార్, అంజినయ్య, జయరామ్ పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కెఎండి ఆదాం

**హొళగుంద,నవంబరు 4,ప్రభాతవార్త :** టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కెఎండి ఆదాం ఎన్నికయ్యారు. ఈ నెల 3న టిడిపి జాతీయ అధ్యక్షలు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే,ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మకు రాష్ట్ర ముస్లిం మైనార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ పదవికి కెఎండి ఆదాం ఎన్నికైనందుకు ముస్లిం మైనార్టీ పెద్దలు,యువ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ మోయిన్,ఎండి యూసుఫ్,ఆస్పరి,అలిగిర ఎంపిటిసి రాహంతుల్లా, గజ్జహళ్లి నబీ రసూల్,బి సైపుల్లా,బి అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన అధికారులు

**పగిడ్యాల, నవంబరు 4, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ఎం.గణపురం, ప్రాతకోట ప్రత్యేకపాఠశాలలో చేపట్టిన రెండవ విడత నాడు నేడు పనులను శుక్రవారం ఎంపిడిఓ బివి.రమణ, ఇఓఆర్‌డి పుల్లయ్య, ఎంఇఓ సుభాన్ పరిశీలించారు. గణపురం పాఠశాలలో చేపట్టిన పనులను పర్యవేక్షించిన అనంతరం ప్రత్యేకపాఠశాల పనులను పరిశీలించి పనులను నిర్మాణంలో నాణ్యతపాటించాలనీ ఎంపిడిఓ, ఇఓఆర్‌డి, ఎంఇఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అస్టింట్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ భయంతో.. యువకుడు ఆత్మహత్య

**అరెస్ట్ చేస్తారనే భయంతో ఉరేసుకున్నాడు కొడుకు మృతికి పోలీసులే కారణమన్న తల్లి**



**డోన్, నవంబరు 4, ప్రభాతవార్త :** డోన్ పట్టణ శివారున బైపాస్‌రోడ్డులోని మిర్చిడాబాకు అతి సమీపంలో చెట్టుకు ఉరేసుకుని పట్టణంలోని తారకరామానగర్‌కు చెందిన 17సంవత్సరాల యువకుడు అజయ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆటో డ్రైవర్‌గా పనిచేసే అజయ్ రెండు రోజులక్రితం ఇంటినుంచి బయటకు వెళ్లి గత రాత్రి చెట్టుకు ఉరేసుకుని మృతిచెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని చుట్టుపక్కలవారు గుర్తించి పోలీసులకు సమాచారం అందివ్వగా పట్టణవాసులు అజయ్‌గా గుర్తించి బందువులకు అప్పగించారు. మృతదేహాన్ని డోన్ ప్రభుత్వ వైద్యశాలలో పోస్టు మార్టం నిర్వహించి బందువులకు అప్పగించారు. ఇదిలావుండగా పోలీసులు తనను అరెస్టు చేసి జైలుకు (రిమాండ్) పంపుతారనే భయంతోనే అజయ్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా అతని సన్నిహితులు తెలిపారు. నిన్నటిదినం తనను పోలీసులు వెంటాడుతున్నారని చిక్కితే చితకబాదుతారని అన్నట్లు కూడా స్నేహితులు తెలిపారు. గత వారంరోజులుగా బైకుల దొంగతనంలో అజయ్‌ను అనుమానితునిగా పోలీసులు భావించి అతనికోసం గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. **పోలీసులే కొడుకు మృతికి కారణమంటున్న తల్లి :** తన కొడుకు ఆత్మహత్య చేసుకోవడానికి పోలీసులే కారణమని మృతుని తల్లి ఆచారమ్మ వైద్యశాలలోని పోస్టుమార్టంవద్ద రోదిస్తూ శాపనార్థాలను సందించింది. అంతేగాకుండా పాత్రికేయులతోనూ మాట్లాడుతూ గత వారంరోజులనుంచి బైకులు దొంగతనం చేసాడంటూ అజయ్ కావాలంటూ పోలీసులు తమ ఇంటివద్దకు వస్తున్నారని అయితే తన కొడుకు అలాంటివాడు కాదని ఎంత చెప్పినప్పటికి వినుకోకుండా పోలీసులు పదే పదే ఇంటివద్దకు వచ్చి ఆరాతీయడంతో కొడుకు పూర్తిగా భయపడిపోయి రెండు రోజులనుంచి ఇంటికికూడా రాకుండా మానివేసాడని తల్లి చెప్పింది. కానిస్టేబుల్స్ పేర్లనుకూడా ప్రస్తావిస్తూ బొట్టుపెట్టుకునే రామయ్య, నాగరాజు అనే కానిస్టేబుల్స్ తనకొడుకును భయపెడ్తూ పదేపదే ఇంటికివచ్చి ఆరాతీసారని బైకుల దొంగతనం మోసుకోవాలంటూ ఇంటివద్ద చెప్పి వెల్తున్నారని ఆమె ఆరోపించింది. కావున తనకొడుకు ఆత్మహత్యకు కారణం కానిస్టేబుల్స్ ఇద్దరి భయంవల్లనే చనిపోయాడని వారిని కఠినంగా శిక్షించాలని ఆమె కోరింది. విచారణ జరిపి కానిస్టేబుల్స్‌ను బాద్యులను చేసేంతవరకు మృతదేహాన్ని తీసుకెల్లనని ఆమె కొద్దిస్టేపు భీష్మించుకు కూర్చుంది.

**పోలీసులకు బైకులు కాసులు కురిపిస్తున్నాయా...?** ఇదిలావుండగా గత కొన్నిరోజులుగా బైకుల చోరీ కేసులో విచారణ పేరుతో పలువురిని అనుమానిస్తూ స్టేషన్‌కు తీసుకురావడం తర్వాత కొందరని మీకు సంబందంలేదంటూ పంపడం, కొందరిని రిమాండ్‌కు పంపుతుండటంపట్ల పట్టణంలో పోలీసులతీరుపట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దొంగతనం చేసారంటూ వత్తిడి తీసుకరావడంతో కొంతమంది పోలీసు అధికారులకు ముడుపులు ముట్టచెప్పి భయటపడుతుండగా మరికొంతమంది నిస్సహాయిలు కేసులో దోషులుగా ఉండిపోతున్నారన్న విమర్శ తీవ్రంగా విన్పిస్తోంది. దీంతో బైకుల చోరీ అంటూ చేస్తున్న విచారణ పోలీసులకు కాసులు కురిపించేదిగా మారిపోయిందా అన్న ఆరోపణలుకూడా సర్వత్రా విన్పిస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా బైకుల చోరీని గుట్టుచప్పుడు కాకుండా విచారణ పేరుతో రోజూ కొంతమందిని తీసుకరావడం వదిలివేయడం కొందరిని కేసులు నమోదు చేసి అరెస్టు చేసినప్పటికి వీరి రహస్య విచారణమాత్రం కొనసాగుతూనే వుండటంతో పలు అనుమానాలకు అవకాశం పోలీసులు కల్పిస్తున్నారన్నది నిర్వివాదాంశం.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నరశింహయ్య నియామకం

**పత్తికొండ,నవంబరు 4,ప్రభాతవార్త :** పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా(జిఓ.ఆర్‌టి.నం.231,లా(జి)డిపార్ట్‌మెంట్, తేదీ:09.09.2022) నరశింహయ్యను ప్రభుత్వం నియమించింది. అడ్వకేట్‌గా గత 18సం॥లుగా పత్తికొండ కోర్టు నందు ప్రాక్టీస్ చేస్తున్న దూదేకొండ గ్రామానికి చెందిన కె నరశింహయ్య సేవలను ప్రభుత్వం గుర్తించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్బంగా శుక్రవారం ఆయన భాద్యతలు కూడ తీసుకున్నారు. అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎన్నిక చేసినందుకు నరశింహయ్య సిఎం జగన్‌మోహన్‌రెడ్డి,ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పత్తికొండ బార్ అసోసియేషన్ సభ్యులు,దూదేకొండ గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్మశానవాటికలో ముళ్లకంపలు తొలగింపు

**హొళగుంద,నవంబరు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలోని స్మశానవాటిక (రుద్రభూమి)లో శుక్రవారం ముళ్లకంపలు తొలగించారు. సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆదేశాల మేరకు జెసిబితో ముళ్లకంపలు తొలగించినట్లు యువనేత ఎస్‌కె గిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రతి మనిషికి శాశ్వత స్థలం ఎక్కడుంది అంటే రుద్రభూమిలోనే అన్నారు. ప్రతి మనిషి ఉన్నన్నిరోజులు సుఖసంతోషాలు..నవ్వుతూ.. నవ్విస్తూ..పలకరిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ రంగస్వామి,లక్ష్మణ్,రామన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పి కోటకొండలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ,నవంబరు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి దోమల ద్వార వచ్చు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణ కొరకు గ్రామంలో మందు పిచికారి చేయించారు. పి కోటకొండ సర్పంచ్ తిమ్మక్క భర్త లింగన్న,పంచాయతీ సెక్రట రీ సుంకన్న,పిహెచ్‌సి సూపర్‌వైజర్ శ్రీధర్,ఉమాదేవి,ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

## డిప్లమా కళాశాల భవనాన్ని ప్రారంభించాలి

**ఆదోని రూరల్,నవంబరు 4,ప్రభాతవార్త :** డిప్లమా కళాశాల భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సాదాపురం దగ్గరున్నటువంటి డిప్లమా కళాశాలని ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించారు. ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ డిప్లమా కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. కళాశాల పనులు పూర్తయి దాదాపు 2సం॥లు కావస్తున్నా కళాశాలలో తరగతులు నిర్వహించే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి డిప్లమా కళాశాలని ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకుని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు,గౌస్,గణేష్,నాగరాజు,సందీప్, వీరేష్ నాయక్ తదితరులున్నారు.

## 6న ఏ.పి.జి.ఇ.ఏ.జిల్లా కౌన్సిల్ మహాసభ

**నందికొట్కూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కౌన్సిల్ మహాసభ జరుగుతుందని రాష్ట్ర నాయకులు హాజరవుతారని కావున ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అధ్యక్షులు బాలరాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం కౌన్సిల్ మహాసభ పోష్టర్లను ఎస్టీఓ శ్రీనువాసులు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నాగశేఖర్, రాముడు, దర్గయ్య, ఎస్.యం.బాష, గిరీష్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

**చెట్నహళ్ళి(మంత్రాలయం),నవంబర్ 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన నరసన్న అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు.వీరి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం వైఎస్ఆర్ మృతి చెందిన వ్యక్తి బీమాలో సభ్యుడైనందున తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు రూ.10,000 నగదును గ్రామ సర్పంచ్ బెస్త ఆంజనేయులు చేతుల మీదుగా మృతుని భార్య నాగలక్ష్మికి అందజేశారు.వైఎస్ఆర్ బీమా పథకకంలో భాగంగా రూ.లక్ష మంజూరు కాగా మిగిలిన రూ.90,000 నగదు కుటుంబ సభ్యుల ఖాతాలో త్వరలో జమ అవుతుందని సర్పంచ్ పేర్కొన్నారు.వీరివెంట ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపిటిసి రామాంజినేయులు,నాయకులువెంకటేష్,నాగేంద్రసచివాలయసిబ్బంది ఉన్నారు.

## లింగంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేదా విద్యావాలంటరీలను నియమించాలి

**హొళగుంద,నవంబరు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు లేదా విద్యావాలంటరీలను నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ,మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం లింగంపల్లిలోని ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 130మంది విద్యార్థులు విద్యాభోదనను అభ్యసిస్తున్నారన్నారు. కానీ ఉపాధ్యాయులు మాత్రం ఇద్దరే ఉన్నారన్నారు. ఉపాధ్యాయులు లేదా విద్యావాలంటరీలను నియమించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## డీఈఓలను బదిలీ చేయవద్దు

**ఆదోనిటౌన్, నవంబర్04, ప్రభాతవార్త ;** డీఈఓలను బదిలీ చేయవద్దని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నెల్లూరు జిల్లాల డీఈఓలను నకిలీ ఓట్లకు అడ్డుగోడలా ఉన్నారని బదిలీ చేయడం అన్యాయమన్నారు. డీఈఓలను బదిలీ చేయడం వల్ల నకిలీ ఓట్లను అరికట్టలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి బదిలీలను వెంటనే ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, వీరచంద్రయాదవ్, సుంకన్న, బసవరాజ్, అనిల్‌కుమార్, అంజినయ్య, జయరామ్‌తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కారిస్తాం

**నందికొట్కూరు,నవంబర్ 4.ప్రభాతవార్త:** మున్సిపాల్టి పరిధిలోని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కారిస్తామని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కిషోర్‌తో కలిసి 15వ వార్డు, బి.ఆర్.ఆర్.నగర్‌లో పర్యటించి రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. అవసరమైన ప్రాంతంలో రోడ్లు,డ్రైనేజీలు వేస్తామని, పట్టణంలో దశల వారిగా అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతామని స్థానికులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు ఇన్‌చార్జీలు బ్రహ్మయ్య, జగదీశ్వరయ్య, మద్దిలేటి ఆచారి, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**గడివేముల, నవంబర్04, ప్రభాతవార్త ;** మండలంలో నెలకొన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మూడు నాలుగు ఐదు తరగతులు హైస్కూల్‌లో విలీనాన్ని ఆపాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీవైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నన్నూరుబంగ్లా ఏరియాలో డీవైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి రాము జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.నాగన్న, రైతుసంఘం మండల అధ్యక్షులు మధుసూదన్, డీవైఎఫ్ఐ గ్రామ నాయకులు సాంబశివుడు, కృష్ణ, బాషా, గంగాధరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్ మండలం పరిశ్రమల హబ్‌గా ఏర్పాటు చేసి రైతుల భూములను 30 వేల దాకా ప్రభుత్వం తీసుకుని వివిధ పరిశ్రమలు సోలార్ రక్షణ పరిశోధన కేంద్రం స్టీల్ ప్లాంట్ ఏపీఐఐసీ కొరకు కేటాయించారని, అయితే ఏ ఒక్క పరిశ్రమలో స్థానికంగా వేలాదిమంది చదువుకున్న యువకులు ఉన్న ఉద్యోగాలు కేటాయించకుండా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఉద్యోగాలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చదువుకున యువకులకు మండలంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ 42 సంవత్సరాలుగా విద్యా ఉపాధి కోసం నిరంతరం పోరాడుతుందని యువకులు డీవైఎఫ్ఐ సంఘంలో చేరి రాబోయే తరాల భవిష్యత్ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసంబాషా, బషీర్, రోశన్న తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్04,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా ఈ రోజు లక్షకుంకుమార్చన తరువాత ఈ ఈఊయలసేవను జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం,త్రిశతి,ఖడ్గమాల,సహస్రనామ పూజలు,స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## సిపిఎం కాలనీలో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలి



మంత్రి జయరాంకు వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం

**ఆలూరు,నవంబరు 4,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని శ్రీ సిద్దేశ్వరనగర్,సిపిఎం కాలనీలలో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు సిపిఎం నాయకులు షాకీర్,కెపి నారాయణస్వామిలు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆలూరు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు మంత్రితో మాట్లాడుతూ దాదాపుగా 15సం॥ల క్రితం ఆలూరు పట్టణంలో సిద్దేశ్వరనగర్,సిపిఎం కాలనీలో వెలిశాయన్నారు. దాదాపుగా 15సం॥ల నుండి రోజు కూలీలు,నిరుపేదలు ఈ కాలనీల్లో గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారన్నారు. విద్యుత్ సరఫరా కోసం కర్రల సహాయంతో లైన్లు వేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడవి ప్రమాదకరంగా మారాయన్నారు. విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయాలని గతంలో విద్యుత్ శాఖ,గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కాలనీల్లో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి విద్యుత్ స్థంబాలు వేయించాలని కోరారు. అందుకు మంత్రి గుమ్మనూరు జయరాం విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు డిసెంబరు 9 వరకు పెంపు

**నంద్యాల విద్య, నవంబరు 4, ప్రభాతవార్తః** గ్రాడ్యుయేట్, టీచర్స్,ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఓటరు నమోదు కార్యక్రమాన్ని నవంబరు 7 వరకు తుదిగడువుగా ఉన్నది. అయితే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా డిసెంబరు 9వ తేది వరకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేసుకోవచ్చని ప్రత్యేక ఉత్తర్వులు శుక్రవారం జారీచేశారు. సోమవారం నాటికి గడువు పూర్తిఅవడంతో వచ్చిన దరఖాస్తులు చాల తక్కువగా ఉన్నాయి. పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమయాన్ని ఓటరు నమోదుకోసం గడువు కావాలని వచ్చిన విజ్ఞప్తుల మేరకు డిసెంబరు 9 వరకు గడవును పొడిగించారు. జిల్లాలో కూడ వచ్చిన దరఖాస్తులు చాల తక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఈసమయం డిసెంబరు 9 వరకు నయోదు గడువు పొడిగించడంతో పట్టభద్రుల్లో ఆనందం వ్యక్తం చేశారు.

## తృటిలో తప్పిన ప్రమాదం..

### - కెసి నారాయణ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు బోల్తా



బోల్తా పడిన బస్సు

**చిప్పగిరి,నవంబరు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బెల్డోన గ్రామం వద్ద గుంతకల్ పట్టణ కెసి నారాయణ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ బస్సు ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం బెల్డోన,నేమకల్ గ్రామాలలో విద్యార్థులను ఎక్కించుకుని గుంతకల్ పాఠశాలకు వెళ్లి వస్తుండేది దాదాపు 30మంది విద్యార్థులు ఉన్న స్కూల్ బస్సు అదుపుతప్పి పొలంలో బోల్తా పడడంతో బస్సులో ఉన్న విద్యార్థులు కింద,పైన పడ్డారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే బస్సు అద్దాలను పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. అయితే విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. గుంతకల్లు-ఆలూరు రహదారి నిర్మాణ పనులు జరుగుతుండడం ఈ రహదారిని నిర్మిస్తున్న గుత్తేదారు రోడ్డుకి ఇరువైపులా గ్రావెల్ వేయకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అలాగే పాఠశాల యాజమాన్యం అనుభవం కలిగిన డ్రైవర్లతో బస్సులు నడిపించాలని కోరారు.

## అభ్యంతరాలను సవరించి ఈ కేవైసీ జాబితాను ప్రదర్శించాలి - జిల్లా కలెక్టర్



**కర్నూలు, నవంబర్, 04, ప్రభాతవార్త :** గ్రామ సభల్లో ఈ కే వై సీ రైతులు లేవనెత్తిన అభ్యంతరాలను సవరించి ఈ నెల 8 వ తేదీన జాబితాను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..జిల్లాల్లో పంట నమోదుకు సంబంధించి 96 శాతం ఈ కే వై సీ అయిందన్నారు..ఈ కే వై సీ రైతుల జాబితా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని, గురు, శుక్రవారం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి కలెక్టర్ కు వివరించారు.. గ్రామ సభల్లో ఈ కే వై సీ రైతులు లేవనెత్తిన అభ్యంతరాలను సవరించి ఈ నెల 8 వ తేదీన జాబితాను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు..ఈ కే వై సీ చేసుకోని రైతులు ఎందుకు చేసుకోలేదో వాటికి కారణాలు మండల వారీగా తెలపాలన్నారు. రైతు భరోసా కు సంబంధించి ఈ కే వై సీ చేయించుకోవడానికి ఈ నెల 15 వ తేదీ వరకు గడువు ఉందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే బెంగాల్ గ్రామ్ సంబంధించి 10 వేల వరకు రైతులకు అందించామన్నారు. ఇంకా అదనంగా 7500 వరకు తెప్పిస్తున్నామన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులను రైతులకు అందజేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.. రైతు ఆత్మహత్యలపై సమగ్రమైన నివేదిక తయారు చేయాలని డి ఏ వో ను ఆదేశించారు. ఈ రివ్యూ మీటింగ్ లో జెడి అగ్రికల్చర్, ఏపీఎంఐపీ పిడి , జెడి ఫిషరీస్ , ఏడి హార్టికల్చర్, ఏడి మార్కెటింగ్ తదితరులు పాల్గొన్నారు.??

## భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారిద్దాం..!

### - లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలను ఉపేక్షించొద్దు..- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**ఆదోని రూరల్,నవంబరు 4,ప్రభాతవార్త :** సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషి చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ పిసి పిఎన్డీటి చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ చాంబర్ నందు భ్రూణ హత్యలు నివారించడం పిసి పిఎన్డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆలోచనా విధంగా మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. రానున్న రోజుల్లో గర్భస్థ శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా,పిసీ పీఎన్డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అందిస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రూ.50వేలు జరిమాన 3సం॥లు జైలు శిక్ష పడుతుందన్నారు. ఆదోని డివిజన్‌లో ఉన్న 31స్కానింగ్ కేంద్రాలను ప్రతి 3నెలలకోసారి తనిఖీ చేసి నూతన రిజిస్ట్రేషన్లు,రెన్యూవల్, సిబ్బంది,చిరునామా,పరికరాల్లో మార్పులు వంటి అంశాలపై తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్దంగా ఉన్న స్కానింగ్ సెంటర్లను అనుమతులు రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సత్యావతి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా లింగన్న,గైనకాలజిస్ట్ డా సుజాత, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి,డిస్ట్రిక్ మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సరైన సమయానికి రాని వైద్యసిబ్బంది



**సిబెళగల్,నవంబర్4,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది దాదాపు ఉదయం రూ.10.30గంటలైన రాకపోవడంతో రోగులు ఎదురుచూసి తిట్టుకుంటూ ఇంటికి వెళ్లిపోయారు.శుక్రవారం స్టాఫ్ నర్సు రాజమ్మ తప్ప మిగతా సిబ్బంది ఎవరు సరైన సమయానికి రాలేదు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలు,పిల్లలు,వివిధ సీజనల్ రోగాల బారిన పడి చూపించుకోవడానికి ఉదయం 9గంటలకు వచ్చారు. గ్రామంలో మలేరియా,టైఫాయిడ్ వ్యాధుల బారినపడిన వైద్య సిబ్బంది నిర్వాహకం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెలుతున్నారు.ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లలేని పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రతి గ్రామానికి ఇంటింటికి వచ్చి వైద్యాధికారి,సిబ్బంది వచ్చి చికిత్సలు అందిస్తారని ప్రకటనలకు పరిమితమయ్యాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాలలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,నిర్లక్ష్యం వహిస్తున్న వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ కేసులు తగ్గించండి : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్

**కర్నూలు క్రైమ్,నవంబర్,04,ప్రభాతవార్త ః**-అందరూ బాధ్యతగా పని చేసి పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు గట్టిగా పని చేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులకు సూచించారు.శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు సిఐలు ఎస్సైలతో జిల్లా ఎస్పీ నెల వారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు.కర్నూలు పత్తికోండ ఆదోని సబ్ డివిజన్ లోని పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించారు.పెండింగ్ కేసుల పై డిఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పెండింగ్ కేసులు బాగా తగ్గించే విధంగా అందరూ బాగా కృషి చేయాలన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీసు అధికారులను అభినందిస్తున్నామన్నారు.జిల్లాలోని ఇతర సమస్యాత్మక పట్టణాలు గ్రామాలలో ప్రజలు భద్రతకు మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలు 50 %శాతం తగ్గాయన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రమ్ములతో మలుపులు ఉండే విధంగా జిగ్ జాగ్ రేడియంతో బారీ కేడ్స్ ను ఏర్పాటు చేయించాలన్నారు.లాంగ్ పెండింగ్ కేసులు యుఐ కేసులు ఐపిసి కేసులుల ఎక్సైజ్ కేసులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో అని పోలీసుస్టేషన్‌ల వారీగా పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎన్ని కేసులు చార్జీషీట్లు వేశారు.ఎన్ని కేసులుల ఫైలింగ్ చేశారనే విషయాలను ఆరా తీశారు.కోర్టుల నుండి సిసి నెంబర్లు త్వరగా తీసుకోవాలన్నారు.పెండింగ్ కేసుల గురించి పూర్తిగా ఆరా తీసి ఇయర్ ఎండింగ్ లోపు పెండింగ్ కేసులు బాగా తగ్గించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న ఈ - చలనాలను బాగా రీకవరీ చేయాలన్నారు.లాంగ్ పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తులు త్వరితగతిన విచారణలు పూర్తి చేయాలన్నారు.నవ ంబర్ 12న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో రాజీ అయ్యే కేసులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు డిఎస్పీలు యుగంధర్ బాబు వినోద్ కుమార్ శ్రీనివాసులు కెవి మహేష్ మరియు సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై రైతులకు అవగాహన



**ఎమ్మిగనూరు నవంబర్. 04 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని చెన్నాపురం, కోటేకల్, దేవుబెట్ట గ్రామాల్లో పత్తి పంటలను జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ అధికారి హేమలత, ఏడిఏ మహమ్మద్ ఖాద్రి, ఏఓ మహేశ్వర రెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్బంగా వారు రైతులను ఉదేశించి పంట పోలాల్లో మాట్లాడుతూ పత్తిలో గులాబి రంగు పురుగు ఉధృతిని గమనించడమైనదని తగిన సస్యరక్షణ చర్యలు పాటించి ఈ పురుగు ఉధృతిని తగ్గించకొని అధిక దిగుబడులను సాధించవచ్చునని వివరించారు. అలాగే ఎకరాకు 8నుండి 10 లింగాకర్షక బుట్టలను పొలంలో అమర్చుకోవాలని బుట్టలు పెట్టుకున్న తర్వాత రోజుకు ఒక బుట్టలో 8పురుగులు చొప్పున వరుసగా మూడురోజులు పడినట్లయితే రసాయనిక పురుగు మందులు పిచికారి చేసుకోవాలిన్నారు. పురుగు ఉధృతిని బట్టి 1.5 గ్రా థయోడికార్బ్ లేదా 2.0 ఇలీ ప్రొఫెనోఫాస్ తేదా 2.0 మిలి నొవాల్యురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి ఒకవేళ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 2.0 మిలీ పరిడాలిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అందువల్ల ఎక్కువగా పిచికారి మందులును వాడకుడదని వాడడం వల్ల రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువవుతుందన్నారు. ఈకార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్త రమేష్, ఆర్‌బికె ఇంచార్జెస్ నాగరాజు, వెంకటేష్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గోన్నారు.

**ఎరువుల దుకాణాని తనిఖి చేసిన ఏఓ :** ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక మలేశ్వర ట్రేడర్స్ నందు అకస్మికంగా తనిఖిని వ్యవసాయ అధికారి మహేశ్వరరెడ్డి చేశారు. ఈసందర్బంగా ఏఓ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మందులను అందించాలని అలగే ప్రతిఒక్కరికి బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సరైన పద్ధతిలో అందరికి తెలిసేవిధంగా పట్టికలో వాటిని రేట్లను పొందపరచాలని కోరారు. అదేవిధంగా అక్రమాలకు పాల్పుడని ఎంతటి వారినైనా ఉపేక్షంచిది లేదని వారిని హేచ్చరించారు.

## జగనన్న గోరుముద్ద తనిఖీ

### - కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**కర్నూలురూరల్,నవంబర్4,ప్రభాతవార్త:** కర్నూలు మండలం మిలటరీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద అమలును శుక్రవారం జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు తనిఖీ చేశారు.అన్నం,ఆకుకూర పప్పు,గుడ్డు, చిక్కీని విద్యార్థిని,విద్యార్థులతోపాటు కలిసి భోజనం చేశారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో జగనన్న గోరుమద్ద నాణ్యంగా ఉండాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని తయారుచేయాలని ఉపాధ్యాయు లను కలెక్టర్ ఆదేశించారు.మధ్యాహ్న భోజనం తయారుచేసిన తీరును,మంచినీటి సదుపాయాలను,తరగతి గదులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.భోజనం రోజు రుచిగా అందుతుందా అని విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం ద్వారా విద్యార్థులకు మంచి పోషకాహారం లంభించాలని సూచించారు.ప్రతి రోజు ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షణ చేస్తూ మధ్యాహ్న భోజనం బాగుండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉపాధ్యా యులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ సైన్స్ ల్యాబ్‌ను,డిజిటల్ లైబ్రేరిని పరిశీలించారు.తరువాత క్లాస్‌రూము లను పరిశీలించారు.ఉపా ధ్యాయులు మరియు విద్యార్థులతో మాట్లాడారు. సుమతి శతకంలోని వినదగు నెవ్వరు చెప్పిన అనే పద్యాన్ని విద్యార్థులతో కలెక్టర్ చెప్పించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రంగారెడ్డి,సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ వేణుగోపాల్,తహసీల్దార్ రమేష్ బాబు,హెడ్‌మాస్టర్ విజయమ్మ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించండి

టిజి వెంకటేశ్వర్లు దంపతులను సన్మానించి ప్రసాదాలు అందిస్తున్న ఇఓ



**మహానంది, నవంబరు 4, ప్రభాతవార్తః** మహానంది క్షేత్ర అభివృద్ధికి సహకరించాలని మహానంది ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి సహకరించాలని మాజీ మంత్రి టిజి వెంకటేష్‌ను, సోమిశెట్టి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహానంది క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని వారిని కోరినట్లు ఇఓ తెలిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ముందుగా మాజీ మంత్రి టిజి వెంకటేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లును మహానందీశ్వరస్వామి వారు ప్రసాదాలు, కండువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, ఆలయ ఎఇఓ మధు, ధర్మకర్త వెంకటేశ్వర్లు, మాజీ ధర్మకర్త బండి శ్రీనివాసులు, ఆలయ సూపరింటెండెంట్ ఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ప్రోటోకాల్ పాటించని వెలుగు అధికారులు



మాట్లాడుతున్న యం.పి.పి.

**నందికొట్కూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:** మేము కూడ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు సేవ చేసేందుకు యం.పి.టి.సి., సర్పంచులుగా గెలిచి వచ్చామని అయితే వెలుగు అధికారులు మాకు విలువ ఇవ్వడం లేదని ఇది ఎంత వరకు సమంజసమని నందికొట్కూరు మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణారెడ్డి వెలుగు అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో యం.పి.పి.అధ్యతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న చేయూత పథకం చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఒక మండల అధ్యక్షునిగా నేను, సర్పంచులు హాజరు అయిన వెలుగు అధికారులు మమ్ములను పట్టించుకోలేదని అయిన మా ప్రభుత్వ కార్యక్రమం అని అలాగే కూర్చోన్నామని ఎవరికో ఇచ్చిన మర్యాద మాకు ఇవ్వక పోవడం దారుణమని ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం శాఖల వారిగా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. అల్లూరులో ఓ వ్యక్తి విద్యుత్ తీగలు తగిలి చనిపోయాడని అయితే అయన ఇంత వరకు ఎలాంటి ఆర్థిక సహాయం చేయలేదని, అలాగే మల్యాలలో గొర్రెలు చనిపోయిన ఇంత వరకు యజమానికి నష్టపరిహారం ఇవ్వలేదని, ప్రభుత్వం ప్రజల ముంగిటకు పాలన అని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిందని అయితే సచివాలయంలో పనిచేసే విధ్యుత్ సిబ్బంది సరిగా పనిచేయడంలేదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సర్పంచులు యం.పి.పి.కి తెలిపారు. దీనిపై స్పంధించిన విధ్యుత్ ఏ.ఇ. నాయక్ ఇంత వరకు మాదృష్టికి రాలేదని వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పత్తి, మిరప వంటి పంటలు నాసిరకం విత్తనాల వల్ల నష్ట పోయామని రైతులు భాధపడుతున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వ్యవయసాయశాఖ అధికారికి సూచించారు. గ్రామాలలో విధ్యుత్ స్థంభాలు వాలిపోయి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని కొత్త స్థంభాలు వేయాలని సభ్యులు కోరారు. అల్లూరు నుండి నందికొట్కూరు బి.టి.రోడ్డు వేసేందుకు త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఆర్.అండ్.బి. ఏ.ఇ. తెలిపారు. నాగటూరు, బిజినవేముల గ్రామాలలో సి.సి.రోడ్లకు ప్రతిపాదనలు పంపామని పి.ఆర్.ఏ.ఇ. తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. శోభారాణి, ఈఓఆర్డీ సుబ్రమణ్యంశర్మ, సి.డి.పి.ఓ. కోటేశ్వరీ, ఏ.ఓ. బి.శ్రావణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబం04,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం,హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## బుగ్గన పార్వతమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్థిక మంత్రి



**బేతంచెర్ల,నవంబర్4,ప్రభాతవార్త:** పట్టణంలోని ధరణి టౌన్‌షిప్‌లో నివాసముంటున్న బుగ్గన పార్వతమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుమారులు బుగ్గన చంద్రారెడ్డి,బుగ్గన బలరామిరెడ్డిలతో పాటు కుటుంబ సభ్యులను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.ఆరోగ్యవంతంగా ఉన్న పార్వతమ్మ అకస్మాత్తుగా ఎలా మృతి చెందిందని కుటుంబ సభ్యులతో ఆయన ఆరా తీశారు.ఆయనతోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి,వైకాపా నాయకులు రుద్రారం నారాయణ, రామచంద్రుడు తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులకు మెగా జాబ్‌మేళా ఓ వరం : ఎమ్మెల్యే శ్రీదేవి



**పత్తికొండ,నవంబరు 4,ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ,యువకులకు మెగా జాబ్‌మేళా ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సీడాప్ వారి ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన పత్తికొండ ప్రాంత నిరుద్యోగులకు ఇది ఒక మంచి అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్‌మేళా నిర్వహించి ఇక్కడున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చిన 16కంపెనీల యాజమాన్యానికి,హెచ్‌ఆర్‌లకు,స్కిల్ డెవలప్‌మెంట్,జిల్లా ఉపాధి కార్యాలయం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి,అధ్యాపక సిబ్బందికి ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,వైసిపి జిల్లా ప్రతినిధి శ్రీరంగడు,మండల అభివృద్ధి అధికారి పార్థసారధి,హోసూరు ఎంపిటిసి నెట్టేకల్,మల్లి,కారం నాగరాజు, హో సూరు కృష్ణమోహన్,కోఆప్షన్‌మెంబర్ కారుమంచి,నజీర్,అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య ఆరోగ్యమే రెడ్‌క్రాస్ సంస్థ ధ్యేయం



పారిశుద్ధ్య కార్మికులకు హైజిన్ కిట్లను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల, నవంబరు 4, ప్రభాతవార్తః** నంద్యాల్లో రెడ్‌క్రాస్ సంస్థ అధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని సంస్థ రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు వచ్చేలా సహకారం అందిస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య సిబ్బందికి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులు పర్ల దస్తగిరి అధ్వర్యంలో 400 మందికి హైజిన్ కిట్లను పంపిణి చేవారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి సభాధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్‌లు ముఖ్య అతిథులుగా ఉన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నంద్యాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందిస్తే రాష్ట్ర కమిటీ సహకారంతో సిఎస్ఆర్ నిధులతో పాటు బ్లడ్‌బ్యాంకు, ఐబ్యాంకు, డిజాస్టర్ ట్రైనింగ్ సెంటర్లతో పాటు ప్రజా ఉపయోగకార్యక్రమాలు సేవలు అందిస్తామని దస్తగిరి పేర్కొన్నారు. శిల్పామాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య సిబ్బందికి చాల విలువైన హైజిన్ కిట్లు పంపిణి చేశారని రెడ్‌క్రాస్ సంస్థను అభినందించారు. కరోనా సమయంలో కూడ క్వారంటైన్ సెంటర్లలో పలు చోట్ల రెడ్‌క్రాస్ సంస్థ వారు అత్యుత్తమ సేవలు అందించారన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థకు మంచి పేరు వచ్చేలా అన్ని సహాయ సహకాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లాకు నూతన కమిటీని కలెక్టరు అధ్వర్యంలో ఏర్పాటు చేయడం శుభపరిణామని వక్తలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, యాకోబు, మద్దిలేటి, నాగసురేంద్ర, నాగరాజు, శ్రీనివాసులు, నయాం, డిపిఓ రాజునాయక్, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు అర్టిసిలో అప్రెంసిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

**కోవెలకుంట్ల,నవంబరు 4,ప్రభాతవార్త :** ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు అప్రెంటిసిప్ చేయడానికి దరఖాస్తు చేసుకోవాలని డియంయ తిరుపతయ్య చెప్పారు. నంద్యాల జిల్లాలో ఐటిఐ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈనెల 7నుండి 21వరకు దరఖాస్తులు స్వీకరించడము జరుగుతుందని చెప్పారు. వీటిని అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.



శాలివాహన సంఘ అధ్యక్షులు ఎం.పురుషోత్తం,ఇతర డైరెక్టర్లు జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మానించి పరిచయం చేసుకున్నారు.